

18 వ వసంతంలోకి

సిటీ దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





గురువారం 3 ఏప్రిల్ 2025 పేజీలు 10


## రాజ్యాధికారం కొరకు పాటుపడిన

# మహానుభావుడు పాపన్న గౌడ్

- సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి
- ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే గాంధీ



మియాపూర్,మేజర్ న్యూస్ : గోల్కొండ చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315వ వర్ధంతి సందర్భంగా శేరిలింగంపల్లి గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మియాపూర్ ఆల్విన్ కాలనీ పాపన్న చౌరసాలోని సర్దార్ సర్వాయి పాపన్న కాంస్య విగ్రహానికి పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, ఎంబీసీ చైర్మన్ జేరిపేటి జైపాల్, మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, గౌడ సంఘం సభ్యులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు .అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ మూడున్నర శతాబ్దాల క్రితమే సబ్బండ వర్గాలను ఏకం చేసిన విప్లవ వీరుడు సర్వాయి పాపన్న అని కొనియాడారు. సబ్బండ వర్గాలకు రాజ్యాధికారం కావాలని పోరాడిన యోధుడు బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. రాజకీయ, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృాఎషి చరిత్రలో నిలిచిపోతుం దన్నారు. ప్రతి ఒక్కరూ బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అడుగు జాడల్లో నడవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి,శేరిలింగంపల్లి గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు దొంతి లక్ష్మినారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి పుట్ట వినయ్ కుమార్ గౌడ్, యువజన విభాగం అధ్యక్షులు బాలింగ్ గౌతమ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి లీలానంద గౌడ్, కోశాధికారి నిమ్మల ధాత్రినాథ్ గౌడ్, గౌడ సంఘం ప్రముఖులు పి అశోక్ గౌడ్, యాదగిరి గౌడ్, కరుణాకర్ గౌడ్, రాచమల్ల ఓం ప్రకాష్ గౌడ్, నిమ్మల ఆనంద్ గౌడ్, మూల అనిల్ గౌడ్, ఏకాంత్ గౌడ్, లింగం గౌడ్, మల్లేష్ గౌడ్, రాములు గౌడ్, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, వీరేందర్ గౌడ్, పవన్ గౌడ్, సాయికుమార్ గౌడ్, జగన్ గౌడ్, గణేష్ గౌడ్ ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ ,చాంద్ పాషా, జహీర్, మల్లేష్ గౌడ్, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జలమండలికి వరల్డ్ వాటర్ అవార్డు

**ప్రాజెక్ట్ డైరెక్టర్ సుదర్శన్ ఈ అవార్డును ఎండి చాంబర్‌లో ఎండి అశోక్ రెడ్డి, ఈడి మయాంక్ మిట్టల్‌కు అందజేశారు**





హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): జలమండలిని వరల్డ్ వాటర్ అవార్డు వరించింది. వాటర్ డైజెస్ట్ అనే ప్రముఖ అంతర్జాతీయ సంస్థ 2024-2025 సంవత్సరానికి వరల్డ్ వాటర్ అవార్డ్స్ లో జలమండలికి గవర్నమెంట్ కేటగిరీలో ఉత్తమ ఎస్టీపీ అవార్డు లభించింది. యునెస్కో భాగస్వామ్యంతో నిర్వహించిన 19వ వాటర్ డైజెస్ట్ వరల్డ్ వాటర్ అవార్డ్స్ (2024-2025) సంవత్సరానికి ఎస్టీపీ/ మురుగు నీటి శుద్ధి అవార్డు లభించింది. ఈ అవార్డును జలమండలి ప్రాజెక్టు డైరెక్టర్ సుదర్శన్ ప్రధాన కార్యాలయంలోని మిగతా 2లో

# తెల్లవార్లూ తెరిచే ఉంటున్నాయి..!

- సిటీ శివారులోని పలు హోటళ్ల తీరిది
- పోలీసు సైరన్ వినగానే షెట్టర్లు క్లోజ్.. వారు వెళ్లాక మళ్లీ ఓపెన్
- రాత్రి నుంచి తెల్లవారుజాము వరకు నిర్వహణ
- నిబంధనలకు తూట్లు




హయత్ నగర్, మేజర్న్యూస్ః పోలీసు సైరన్ రావడంతోనే లైట్లు అన్నీ ఆఫ్ అవుతాయి, షట్టర్లన్నీ క్లోజ్ అవుతాయి.. వారు వెళ్లారని తెలియగానే మళ్లీ అన్నీ ఆన్ అవుతాయిని.. ఇప్పుడు సిటీ శివారులోని పలు హోటళ్ల తీరు ఇలాగే ఉంది. ఉదయం నుంచి రాత్ర వరకు ఒకలా నడిచే ఆయా హోటళ్లు, రాత్ర నుంచి తెల్లవారు జాము వరకు మరోలా నిర్వహణ జరుగుతూ ఉంటుంది. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ఆయా హోటళ్లపై ఇప్పటి వరకు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఓ వైపు అధికారుల రాకను పసిగట్టి దాగుడు మూతలు అడుతుండగా, మరోవైపు అధికారులకు ఆమ్యామ్యాలు ముట్టజెప్పుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటి ఘటనలు మరీ ముఖ్యంగా ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్ శివారు ప్రాంతాల్లో నిర్వహించే హోటళ్లలో ఎక్కువుగా జరుగుతున్నాయి. **హయత్ నగర్, మన్సూరాబాద్ డివిజన్ల పరిధిలో..** ఎల్బీనగర్ నియోజకవర్గంలోని హయత్ నగర్, మన్సూరాబాద్ డివిజన్ల పరిధిలోని ఆయా హోటళ్లు రాత్ర వేళ్లలల్లో సర్కారు నిబంధనలకు తూట్లు పొడుస్తూ తెల్లవారు జాము వరకు కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ఎల్బీనగర్ రింగ్ రోడ్డు వద్ద, ఆటోనగర్, హయత్ నగర్లో పలు హోటళ్లు రాత్రి వేళల్లో ఎక్కువగా నిర్వహిస్తున్నారు. ఇటీవల ప్రభుత్వం రంజాన్ సందర్భంగా మిగతా 2లో

## అవినీతికి తావులేకుండా వనస్థలిని

# అన్ని విధాలుగా అభివృద్ధి చేశాం

## మాటలు కాదు చేతలు ముఖ్యం

- కార్పోరేటర్ రాగుల చిల్లర రాజకీయాలు మానుకో లేదంటే గుణపాఠం తప్పదు
- మీ ఇంటి ముందున్న పార్క్‌ను, కమ్యూనిటీ హాల్‌ను అడుగు
- ఎవరు అభివృద్ధి చేశారో వనస్థలి అభివృద్ధిపై వనస్థలిలోనే చర్చకు సిద్ధం
- కార్పోరేటర్ రాగుల వాఖ్యలపై జిట్టా రాజశేఖర్‌రెడ్డి ఫైర్
- ఎమ్మెల్యే విజ్ఞత రాగులకేం తెలుసు - అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే దేవిరెడ్డిపై విమర్శలా : చింతల రవికుమార్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గంతో పాటు వనస్థలిపురం లోని కాలనీలకు కావాల్సిన అన్ని రకాల సదుపాయాలు కల్పించిన ఘనత ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిది. అవినీతికి తావు లేకుండా వనస్థలిని అన్ని విధాలుగా అభివృద్ధి చేశాం. గత కొన్నేళ్లుగా వేల కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించి అభివృద్ధే ధ్యేయంగా, అభివృద్ధి ప్రధాతగా ప్రజల నుంచి నీరాజనాలు అందుకుంటున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని మిగతా 2లో

### వనస్థలిపురం రామగిరి క్షేత్రంలో

# 3 నుంచి శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి 27వ బ్రహ్మోత్సవాలు

- ప్రతి రోజు ప్రత్యేక కార్యక్రమాలు
- 6న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం
- ఉత్సవాల బ్రోచర్ ఆవిష్కరణ
- వైభవంగా నిర్వహిస్తామన్న ఆలయ కమిటి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం హిల్ కాలనీలోని శ్రీ రాజ్యలక్ష్మి గోదా సమేత శ్రీ సీతా రామచంద్ర స్వామి దేవాలయం 27వ బ్రహ్మోత్సవాలు ఈనెల 3 వ తేదీ నుంచి 8వ తేదీ ఏకాదశి వరకు వైభవంగా జరుగనున్నాయి. బ్రహోత్సవాలలో భాగంగా ఈ నెల 6వ తేదీ శ్రీ రామ నవమిని పురస్కరించుకొని శ్రీ సీతా రామ కళ్యాణం జరుగనుంది. బ్రహ్మోత్సవాలను ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సారి కూడా అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటి సభ్యులు తెలిపారు. బుధవారం ఆలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బ్రహ్మోత్సవాలకు సంబందించిన పూర్తి వివరాలను ఆలయ కమిటి సభ్యులు వెల్లడించారు. ఈనెల 3 వ తేదీ గురువారం నుండి 8 వ తేదీ ఏకాదశి మంగళవారం వరకు శ్రీ స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ప్రతి నిత్యం అభిషేకం, పుష్పార్చన, హోమం, విష్ణు సహస్రనామ, రామ పారాయణం, దివ్య ప్రభంద పారాయణం, ఊయల సేవ, తిరువీధి ఊరేగింపులు, 6వ తేదీన శ్రీ సీతా రామ కళ్యాణము వేలాదిగా పాల్గొననున్న భక్తుల ఆనందోత్సవాల మధ్య ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉత్సవాలలో భాగంగా 3వ తేదీ 1008 కలశములచే క్షీరాభిషేకం, లక్ష పుష్పార్చన, 4వ తేదీన ధ్వజారోహణము, శేష వాహన సేవ, 5వ తేదీన గ్రహ దోషాల నివారణ కోసం శ్రీ సుదర్శన, శ్రీ నారసింహ యాగం, ఎదుర్కోళ్ల కార్యక్రమాలు వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రీ రామ నవమి సందర్భంగా 6వ తేదీన శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం జరుగుతుందని అనంతరం అన్న దాన కార్యక్రమం, సాయంత్రం స్వామి వారి గరుడ వాహన సేవ, తిరువీధి ఊరేగింపు జరుగుతాయని వెల్లడించారు. ఉత్సవాలలో భాగంగా 7వ తేదీన మంచి జ్ఞాన సంపదకు, విధ్యాభివృద్ధి కోసం లక్ష్మి హయగ్రీవ ఇష్టి కార్యక్రమం జరుగుతుందని, శ్రీ రామ పట్టాభిషేకం, సూర్య ప్రభ వాహన సేవ కార్యక్రమాలు ఉంటాయని, 8వ తేదీన మూలమంత్ర సహిత హనుమత్ హవనం, చక్ర స్నానము, శ్రీ పుష్పయాగము ఉత్సవ పరిసమాప్తి కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరుగుతాయని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఈ సందర్భంగా ఆలయ కమిటి సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఉత్సవాల అనంతరం 12వ తేదీ హనుమత్ మండల పూజ ప్రారంభమవుతుందని, 40 రోజుల పాటు ఈ పూజా కార్యక్రమాలు జరుగుతాయని వారు వివరించారు. ఏ ప్రాంతంలో జరగని విధంగా అత్యంత వైభవంగా వనస్థలిపురం రామగిరి క్షేత్రంలో జరిగి నవమి వేడుకలకు ప్రత్యేకత ఉంటుందని వేలాదిగా హాజరయ్యే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈ సందర్భంగా ఆలయ కమిటి అధ్యక్షులు టి. లక్ష్మారావు, ప్రధాన కార్యదర్శి చింతల రవికుమార్, కోశాధికారి డా. పి. పద్మనాభరావు, సహాయ కార్యదర్శి భవాని ప్రమోద్‌కుమార్, తడకమళ్ల విజయ్‌కుమార్, పి. వెంకటనారాయణ, బి. నారాయణ, సుదర్శన్‌రావు, సత్యనారాయణ, పి. విద్యా సాగర్‌రావు, జె. మహేందర్‌రెడ్డిలు తెలిపారు.

# తెల్లవార్లూ తెరిచే ఉంటున్నాయి..!

**మొదటి పేజీ తరువాయి :** దుకాణాల నిర్వహణకు కొంత సమయం వెసులు బాటు కల్పించగా, ఇక్కడ మాత్రం రాత్ర నుంచి తెల్లవారు జాము వరకూ ఈ హోటళ్లు కొనసాగుతూనే ఉంటాయి. ఆయా హోటళ్లు ఉదయం నుంచి రాత్ర వరకు సక్రమంగానే కొనసాగుతున్నా, రాత్ర నుంచి ఉదయం వరకు నిర్వహిస్తున్న హోటల్స్లో మాత్రం యూత్ పబ్బుల్లా మార్చుకుని అక్కడే సిగరెట్లు తాగుతూ కనిపిస్తారు. పోలీసులతో దాగుడు మూతలు.. తెల్లవార్లూ కొనసాగుతున్న హోటళ్ల నిర్వాహకులు పోలీసులతో దాగుడు మూతలు ఆడుతూ ఉంటారు. పెట్రోలింగ్ వాహనాలు వస్తున్న విషయం వారి సైరన్ ద్వారా అయినా లేక వారి ఇన్ఫార్మర్ ద్వారా అయినా తెలుసుకుని లైట్లు, షెట్టర్లు క్లోజ్ చేసి ఉంచుతారు. లోపల ఉన్న కస్టమర్లు అడిగితే మీకు ఏమీ కాదు. మీ పని మీరు చేసుకొండి, వారు వెళ్లాక ఓపన్ చేస్తామంటూ చెబుతారు. పోలీసులు వెళ్లిపోగానే తీరా మామూలే అనే విధంగా లైట్లు వెలుగుతాయి, షెట్టర్లు ఓపెన్ అవుతాయి. కొంత మంది పోలీసులు హోటళ్ల వారి వద్ద ఆమ్యామ్యాలకు అలవాటు పడి, వారు పెట్రోలింగ్కు వస్తున్న విషయం ముందుగానే ఇన్ఫర్మేషన్ ఇస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటి వరకు ఆయా హోటళ్లపై చర్యలు తీసుకోకపోవడంతో ఆయా ఆరోపణలు నిజమనే అంటున్నారు ప్రజలు. **రోడ్లపై హిజ్రాలతో ఇబ్బందులు..!** ఆటో నగర్ నుంచి హయత్ నగర్ శివారు వరకు ఉన్న విజయవాడ హైవే పక్కన ప్రతి రోజూ రాత్ర సమయంలో హిజ్రాలు నిలబడి అటుగా వెళ్లే ప్రయాణికులను పిలుస్తూ ఉంటారు. ఇక్కడ ఎక్కువగా 15 ఏండ్ల వారి నుంచి 35 ఏండ్ల వరకు ఉన్న యూతే ఎక్కువగా కనిపిస్తుంటారు. వీరంతా వారి వద్దకు వెళ్లి నిలబడుతూ ఉండడంతో రహదారిపై ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుంది. గుంపులు గుంపులుగా నిలబడుతుండడంతో అటుగా వెళ్లే వారు ఏదైనా గొడవ జరుగుతుందా అనే అనుమానం రాకమానదు. అంతేకాకుండా హిజ్రాల వద్ద నిలబడే వారు ఎదురుగా వాహనాలపైకి దూసుకువస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని పలువురు వాహనదారులు చెబుతున్నారు. ఇటీవల హిజ్రాల వద్ద నిలబడిన ముగ్గురు యువకులు ఆటోనగర్ నుంచి హయత్ నగర్ వెళ్లే ఓ వ్యక్తికి ఎదురుగా రావడంతో లైట్ల ఫోకస్కు ఆయన కన్ఫ్యూజ్ అయి కిందపడి గాయాలపాలయ్యారు. అటుగా వెళ్తున్న వాహనదారులు సదరు వ్యక్తికి సహాయం చేసి ఏం జరిగిందని ఆరా తీయగా, పిల్లలు ఇలా తయారయ్యారేంటని అసహనం వ్యక్తం చేస్తూ వెళ్లిపోయారు. పోలీసులకు ఇన్ఫర్మేషన్ ఇచ్చినా వారు వస్తున్నారనే విషయం గ్రహించి వారంతా అక్కడి నుంచి పారిపోయిన ఘటనలు కోకొల్లలు. ఎక్కువ మంది యూత్ పిల్లలు రాతళ్లు ఇలాంటి చోట్ల ఉండడంపై పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా రాత్ర సమయంలో కొనసాగిస్తున్న హోటళ్లపై, ప్రయాణికులకు ఇబ్బందులు కలిగేలా రోడ్డుపై నిలబడుతున్న వారిపై కూడా చర్యలు తీసుకోవాలని ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

# అవినీతికి తావులేకుండా వనస్థలిని అన్ని విధాలుగా అభివృద్ధి చేశాం

**మొదటి పేజీ తరువాయి :**

విమర్శించడం కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి అజ్ఞానానికి నిదర్శనం అని మాజీ కార్పోరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. కోట్ల రూపాయల నిధులు తెప్పించి అభివృద్ధి పనులకు ప్రోటోకాల్ ప్రకారం పిలిచి నీ చేత కొబ్బరికాయ కొట్టించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి విజ్ఞతను మరిచిపోయిన వెంకటేశ్వర్‌రెడ్డి రాజకీయ అజ్ఞాని అన్నారు. గుట్టు చప్పుడు కాకుండా డ్రైనేజీ పనులకు శంఖుస్థాపన చేశారు అంటున్న రాగుల ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి కార్యాలయం నుంచి ఫోన్ చేసి శంఖుస్థాపన ఎపుడు పెట్టుకుందాం ఎపుడు టైం ఇస్తారు అని అడిగితే మంత్రి వచ్చిన తరువాతనే చేయాలని పట్టు బట్టి రూపాయి పనికి కూడా మంత్రిని పిలుస్తా అనడం, అన్న మరుసటి రోజునే గుట్టు చప్పుడు కాకుండా రేడియో కాలనీలో శంఖుస్థాపన చేసిన నువ్వు ఎమ్మెల్యే విజ్ఞత గురించి మాట్లాడతావా రాగుల అంటు కార్పోరేటర్‌పై మాజీ కార్పోరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి ఫైర్‌అయ్యారు. అభివృద్ధి పనుల కోసం అధికారులకు వినతి అందజేసి అట్టి లెటర్ ద్వారా తాను మంజూరు చేయించానని గొప్పలు చెప్పుకోవడం తగదని, వేల కోట్ల రూపాయలు తెప్పించి అభివృద్ధి చేసిన తాము ఎన్ని ప్రొసీడింగ్ లెటర్‌లు చూపించాలన్నారు. దమ్ముంటే అభివృద్ధి విషయంలో వనస్థలిపురంలోనే చర్చకు రావాలని లేని పక్షంలో ప్రజలే తగిన బుద్ది చెపుతారని బుధవారం వనస్థలిపురం కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ కార్పోరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు చింతల రవికుమార్‌లు కార్పోరేటర్ రాగులకు సవాల్ విసిరారు. నేనే ప్రొసీడింగ్ ఆర్డర్ తెచ్చానని కాపీ చూపెడుతూ ఇట్టిపనులు నేనే మంజూరు చేశానని చెప్పి వెంకటేశ్వర్‌రెడ్డి గత నాలుగు సంవత్సరాల కాలంలో ఇలాంటి ప్రొసీడింగ్ ఆర్డర్లు చూపెట్టకుండా సుధీర్‌రెడ్డి పాల్గొన్న శంఖుస్థాపన కార్యక్రమాలలో మీరు ఏ విధంగా పాల్గొన్నారు అని, నాలుగు సంవత్సరాల కాలంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబందించిన ఫోటో ఎగ్జిబిషన్ పెడతాము వచ్చి చూసుకోవాలని, అభివృద్ధి విషయంలో ఎవరు ఎన్ని నిధులు మంజూరు చేశారో అనే విషయంలో సవాల్‌కు సిద్దంగా ఉండాలని చింతల రవికుమార్ సూచించారు. వనస్థలిపురం ఫేస్ -1 లో హెచ్ఎమ్‌డిఏ నిధులచే నిర్మించిన స్విమ్మిగ్ పూల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నిన్ను పిలిచాము అట్టి నిధులకు నీకు ఏమి అయిన సంభంధం ఉందా అని వారు ప్రశ్నించారు. కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి ఇంటి తలుపు తెరిస్తే కనిపించే పచ్చటి పార్క్, నీ ఇంటి పక్కన ఉన్న సీనియర్ సిటిజన్ బిల్డింగ్, కాలనీలో ఉన్న కమ్యూనిటీ హాల్ ఇవన్ని అభివృద్ధి ప్రధాత సుధీర్‌రెడ్డి ద్వారా చేయించిన అభివృద్ధి పనులని, ఇదంతా మరిచిపోయి అభివృద్దే లక్ష్యంగా, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజల కోసం పని చేస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి పై అనుచిత వాఖ్యలు చేస్తున్న కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి ఖబడ్దార్ దమ్ముంటే చర్చకు రావాలని లేని పక్షంలో సైలెంట్‌గా ఉండాలి కాదని ఎమ్మెల్యేపై మరో మారు అనుచిత వాఖ్యలు చేస్తే నేరుగా నీ ఇంటికే వచ్చి మాట్లాడాల్సి వస్తుందని ఈ సందర్భంగా జిట్టా రాజశేఖర్‌రెడ్డి, చింతల రవికుమార్‌లు ఘాటు విమర్శలు చేశారు. ఈ సమావేశంలో నాయకులు మిట్టి రామ్మోహన్, కుంచాల రాంబాబు, రవి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# జలమండలికి వరల్డ్ వాటర్ అవార్డు

**మొదటి పేజీ తరువాయి :** మేనేజింగ్ డైరెక్టర్ ఛాంబర్ లో ఎండీ అశోక్ రెడ్డి, ఈడీ మయాంక్ మిట్టల్ లకు బుధవారం అందజేశారు. ఈ అవార్డు రావడంపై ఎండీ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎండీ అశోక్ రెడ్డి మాట్లాడుతూ.. నగరంలో అందరికీ తాగు నీరు అందించడంతో పాటు.. ఉత్పన్నమయ్యే మురుగును శుద్ధి చేయడానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. నాగోల్ 320 ఎమ్మెల్డిల ఎస్టీపీ పర్యావరణ అనుకూలత, సమర్థవంతమైన మురుగు నీటి శుద్ధి మరియు ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో విశేష ప్రాముఖ్యతను చూపినందుకు ఈ అవార్డుకు ఎంపికైంది. మురుగు శుద్ధి సామర్థ్యాన్ని పెంచడం ద్వారా పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడం, మరియు సమాజానికి పరిశుభ్రమైన.. ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడంలో ముఖ్యమైన పాత్ర పోషించింది. అలాగే అధునాతన నీటి నిర్వహణ, సర్క్యులార్ ఎకానమీ విధానాలు, మురుగు నీటి పునర్వినియోగం వంటి అంశాలలో చేసిన కృషికి ఈ గుర్తింపు లభించింది. నాగోల్ ఎస్టీపీ మురుగునీటి శుద్ధి కేంద్రాల్లో పెద్ద ప్లాంట్ ప్రసిద్ధి చెందింది. చాదర్ ఘాట్ నుంచి ప్రారంభమయే మురుగు నీరు.. నగరంలోని వివిధ ప్రాంతాల్లోని ఎన్నో నాలలను కలుపుకుంటూ నాగోల్ వద్దకు చేరుకుంటుంది. ఇక్కడ నిర్మించిన ప్లాంట్ ద్వారా నిత్యం 320 మిలియన్ గ్యాలన్ల మురుగు నీటిని శుద్ధి చేసి మూసీలోకి వదులుతున్నారు. ఈ అవార్డు ప్రదాన కార్యక్రమం మార్చ్ 31న డిల్లీలో జరిగింది. జలమండలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మయాంక్ మిట్టల్, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్)- సుదర్శన్ ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి ఎస్టీపీ సీజీఎంలు పద్మజ, సుజాత, జీఎం కుమార్, డీజీఎం నిరుపమ మేనేజర్లు పాల్గొన్నారు.

# ఆలయాల సందర్శనతో మానసిక ప్రశాంతత

### బిఎన్‌రెడ్డినగర్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఆలయాల సందర్వన తో మానసిక, శారీరక ప్రశాంతత చేకూరుతుందని, ప్రతి ఒక్కరు ఆలయాల సంద ర్శనకు కొంత సమయం కెటాయించుకోవాలని బిఎన్‌రెడ్డినగర్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి సూచించారు. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని గాంధీనగర్ సౌత్ కాలనీలో శ్రీశ్రీశ్రీ భూలక్ష్మీ దేవి - శ్రీ గణపతి స్వామి - శ్రీ వేణుగోపాల స్వామి వార్ల ఆలయ 6వ వార్షిక బ్రహ్మోత్సవాలలో కార్పోరేటర్ పాల్గొని ప్రత్యేక పూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవంతుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



హెచ్సియు భూములు కాపాడుకునేందుకు సెక్రటేరియట్ ముట్టడిలో అరెస్ట్ అయ్యి మధుర నగర్ పోలీస్ స్టేషన్ లో జూబ్లీహిల్స్ అసెంబ్లీ మహిళా మోర్చా కార్యకర్తలు ని కలిసి పరామర్శించిన హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు లంకాల దీపక్ రెడ్డి. జూబ్లీహిల్స్/మేజర్ న్యూస్

# వేడుక




జీవీఆర్ పుట్టిన రోజు వేడుకలో విజయబాబు వంశీ పెద్దూరి తదితరులు జీవీ ఆర్ ను సత్కరించారు : ముషీరాబాద్ మేజర్ న్యూస్

# శస్త్రచికిత్స నిపుణులతో ఆర్థోపెడిక్స్ సేవలను విస్తరించిన కేర్ హాస్పిటల్స్



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): కేర్ హాస్పిటల్స్, హైటెక్ సిటీ తన ఆర్థోపెడిక్స్ విభాగాన్ని విస్తరించి, మూడు ప్రముఖ శస్త్రచికిత్స నిపుణులను జోడించినట్లు ప్రకటించింది. డాక్టర్ గోత్తెముక్కల అశోక్ రాజు(క్లినికల్ డైరెక్టర్ – సీనియర్ కన్సల్టెంట్), డాక్టర్ వాసుదేవా జువ్వాడి (సీనియర్ కన్సల్టెంట్ %–% ఆర్థోపెడిక్స్),డాక్టర్ యాదోజి హరి కృష్ణ (కన్సల్టెంట్ %–% ఆర్థోపెడిక్స్, ఆర్థోస్కోపీ)ఈ ఆసుపత్రిలో చేరారు. వీరి అనుభవంతో, కేర్ హాస్పిటల్ ఈ ప్రాంతంలో అత్యాధునిక ఆర్థోపెడిక్స్ సేవలు అందించే కేంద్రం గా మారింది. ఇందులో జాయింట్ రీప్లేస్‌మెంట్, ఆర్థోస్కోపీ ట్రామా చికిత్సలు ఉన్నాయి. ఆసుపత్రి అత్యాధునిక సౌకర్యాలతో, రోబోటిక్–సహాయంతో జాయింట్ రీప్లేస్‌మెంట్, కనీసంగా ఆందోళన కలిగించే ఆర్థోస్కోపిక్ చికిత్సలు, వ్యక్తిగత ఆర్థోపెడిక్స్ కేర్ ప్లాన్లు వంటివి ఉపయోగిస్తోంది. దీనివల్ల రోగులు మంచి ఫలితాలను పొందవచ్చు. ఆసుపత్రి మొత్తం నెక్, హిప్ రీప్లేస్‌మెంట్లు, విరిగిన ఎముకలు చికిత్సలు, క్రీడా గాయాల చికిత్స, పిడియాట్రిక్ ఆర్థోపెడిక్స్ కేర్ లాంటి విస్తృత సేవలు అందిస్తోంది. ఈ నిపుణులు ఆసుపత్రికి చేరడంపై, డాక్టర్ నిఖిల్ మాథుర్, గ్రూప్ చీఫ్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్, కేర్ హాస్పిటల్స్ మాట్లాడుతూ, "ఈ శస్త్రచికిత్సకారుల చేరిక మన వైద్య సేవలను మరింత మెరుగుపరుస్తుంది. వారి నైపుణ్యం,మన ఆధునిక సాంకేతికతతో కలసి,రోగులకు అత్యుత్త మ చికిత్సను అందించడంలో సహాయపడుతుంది అన్నారు. ప్రఖ్యాత ఆర్థోపెడిక్ శస్త్రచికిత్సకారులను హృదయపూర్వకంగా స్వాగతిస్తాము..వారి నైపుణ్యం, తమ పని పట్ల ఉన్న ఇష్టంతో, మన రోగి సంరక్షణను మరింత మెరుగుపరుస్తుందని" కేర్ హాస్పిటల్స్, హైటెక్ సిటీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, శ్రీ నిలేష్ గుప్తా తెలిపారు. డాక్టర్ గోత్తెముక్కల ఆషోక్ రాజు ట్రామా, పెల్విక్–ఆసిటబులర్ శస్త్రచికిత్సలు, హిప్ పద్ధతులు, పునర్నిర్మాణ శస్త్రచికిత్సలు రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్‌లో 20 సంవత్సరాల అనుభవం కలిగివున్నారు. ఆయన ఆర్థోపెడిక్స్ రంగంలో తన నైపుణ్యం మరియు విజ్ఞానం ద్వారా ఎంతో పేరుగాంచారు.డాక్టర్ వసుదేవా జువ్వాడి ఆధునిక ట్రామా, రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్లలో నిపుణులై, పిల్లల ట్రామా, పాదం మరియు కాలి శస్త్రచికిత్సలు, విరిగిన ఎముకలు నిర్వహణలో అనుభవం కలిగివారు. డాక్టర్ యాదోజి హరి కృష్ణ ఆర్థోస్కోపీ, క్రీడా వైద్య శాస్త్రం, క్లిష్టమైన ట్రామా చికిత్సల్లో నిపుణులై, కనీసంగా ఆందోళన కలిగించే శస్త్రచికిత్సలు, ఏసీఎల్ – పీసీఎల్ పునర్నిర్మాణం, భుజపు శస్త్రచికిత్సలు, క్రీడా గాయాల నిర్వహణలో నైపుణ్యం కలిగి ఉన్నారు.కేర్ హాస్పిటల్స్, హైటెక్ సిటీ ప్రత్యేకించి క్రీడా గాయాల, ఆర్థోపెడిక్స్ ట్రామా సర్వీసులను అందించేందుకు ఈ కొత్త జట్టును అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇది ఆసుపత్రికి అత్యున్నత స్థాయి సేవలను అందించే దిశగా ఒక పెద్ద అడుగు.

# బీవీఆస్ఐటీలలో వైభవంగా సినర్జియా 2025 ప్రారంభం










నిజాంపేట్ మేజర్ న్యూస్ : బాచుపల్లిలోని బీవీఆస్ఐటీ హైదరాబాద్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఫర్ ఉమెన్ తమ సాంకేతిక సాంస్కృతిక మహోత్సవం సినర్జియా 2025ను బుధవారం వైభవంగా ప్రారంభించింది. దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు ఈ వేడుకలో జరిగిన వివిధ సాంకేతిక, సాంస్కృతిక పోటీలలో పాల్గొన్నారు. ఈ ఈవెంట్లో సుమారు 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కాలేజ్ ప్రిన్సిపాల్ డా. కె.వి. ఎన్. సునిత తొలిసారి ఈ కార్యక్రమాన్ని మూడు రోజులపాటు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో నూతన సాంకేతికతలకు సంబంధించిన అనేక పోటీలు జరుగుతున్నాయని, ఈ పోటీలు విద్యార్థులను ఆలోచించేందుకు, విశ్లేషించేందుకు, ప్రస్తుత ప్రపంచ సమస్యలకు పరిష్కారాలను కనుగొనేందుకు సహాయపడతాయని తెలిపారు. కళాశాల విద్యార్థులకు ఎల్లప్పుడూ కొత్త సాంకేతికతలను నేర్చుకునే అవకాశం కల్పిస్తూ, తమను తాము అభివృద్ధి చేసుకునే వాతావరణాన్ని అందించడమే లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన యాని విజయ, డైరెక్టర్, వీ ఎనబుల్, వీ హబ్, తన ఎంటర్‌ప్రెన్యూర్షిప్ జర్నీని షేర్ చేసుకున్నారు. మహిళా విద్యార్థులు ప్రతి సమస్యను ఒక అవకాశంగా తీసుకుని దానికి పరిష్కారాలు కనుగొనాలని ఆమె సలహా ఇచ్చారు. సినెర్జియా కన్వీనర్ డా. మాలతి విద్యాసంస్థల్లో ఇటువంటి సాంకేతిక సాంస్కృతిక మహోత్సవాల ప్రాముఖ్యతను వివరించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సాంకేతిక పోటీ భావాన్ని పెంపొందించేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. విద్యార్థుల వ్యవహారాల మండలి అధ్యక్షురాలు ఖ్యాతి ఈ కార్యక్రమానికి సంబంధించిన వివరాలను తెలియజేశారు. ఈ మూడు రోజుల కార్యక్రమంలో మొత్తం 35 ఈవెంట్లు జరుగుతాయని ఆమె తెలిపారు. రోబోటిక్స్, ఏఆర్ అండ్ వఆర్, 3డి ప్రింటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మెషీన్ లెర్నింగ్ వంటి ఆధునిక సాంకేతికతలపై పోటీలు నిర్వహించారు. పుస్తకాల నుండి ఆహారం వరకు సుమారు 50 స్టాల్లు ఈ ఈవెంట్లో ఏర్పాటు చేయబడ్డాయి.

# పదవీ ప్రమాణస్వీకారం చేసిన కూకట్‌పల్లి కోర్టు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం




నిజాంపేట్ మేజర్ న్యూస్ : కూకట్పల్లి కోర్టు బార్ సోసియేషన్ కు గత నెల 27న జరిగిన ఎన్నికల్లో ఎన్నికైన నూతన కార్యవర్గం బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించింది. బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా వరుసగా మూడోసారి ఎన్నికైన పి గోవర్ధన్ రెడ్డి మొదటగా పదవీ ప్రమాణం చేశారు. కాగా మొదటిసారి ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సీనియర్ న్యాయవాది కే భీమయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఏ సుదర్శన్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ ఎన్నికైన హర్షవర్ధన్ రెడ్డి, కోశాధికారిగా ఎన్నికైన సైఫుల్ల షరీఫ్ ల చేత సీనియర్ న్యాయవాది రామచంద్రం పదవీ ప్రమాణస్వీకారం చేయించారు. అదేవిధంగా కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన అఖిలారావు, సిహెచ్ అర్చన గౌడ్, కళ్యాణి, తన్నీరు శ్రీకాంత్, రామకృష్ణ, పద్మావతి, భాను ప్రకాష్ లు పదవి ప్రమాణం చేశారు. కోర్టులో వసతులను మరింత మెరుగు పరుస్తామని, న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేస్తామని బాధ్యతలు స్వీకరించిన అసోసియేషన్ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుదర్శన్ రెడ్డిలు తెలిపారు. తమ మీద నమ్మకంతో గెలిపించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అందరిని కలుపుకుపోతూ కూకట్పల్లి కోర్టు ఔన్నత్యాన్ని పెంచడానికి పాటుపడతామని అన్నారు. నిబంధనల మేరకు తమ వంతు బాధ్యత నిర్వహిస్తామని తెలిపారు. ఎన్నికలను సజావుగా నిర్వహించిన చీఫ్ ఎన్నికల అధికారి సుభాష్ గుప్తతో పాటు సహాయ ఎన్నికల అధికారులను కూకట్పల్లి కోర్టు బార్ అసోసియేషన్ మెమొంటోలతో ఘనంగా సత్కరించింది.

# త్వరలో ఇంటర్ అడ్మిషన్ల నోటిఫికేషన్

**- విద్యార్థులు సర్టిఫికెట్లు సిద్ధం చేసుకోవాలి**



బంజారాహిల్స్,మేజర్ న్యూస్: తెలంగాణ గురుకుల విద్యాసంస్థల్లో (%TGSWREIS%) 2025–26 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ (%COE & Non-COE%) అడ్మిషన్ల కోసం త్వరలో నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు %TGSWREIS% కార్యదర్శి డా. వి. ఎస్. అలగు వర్షిణి తెలిపారు.ఇంటర్ ప్రవేశాల కోసం విద్యార్థులు ఆదాయం, కులం సర్టిఫికెట్లు ముందుగా సిద్ధం చేసుకోవాలని ఆమె సూచించారు. జనవరి 1, 2025 తరువాత జారీ చేసిన ఆదాయం సర్టిఫికేట్ తప్పనిసరి అని స్పష్టం చేశారు.దరఖాస్తు ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్ లో నిర్వహించనున్నందున, విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తుగా అవసరమైన పత్రాలను సిద్ధం చేసుకోవాలని %ట+ూఔ=జు×ూ% అధికారులు సూచించారు. పదవ తరగతి మార్కుల ఆధారంగా మెరిట్ విధానంలో ప్రవేశాలు కల్పించనున్నారు.

# కళాసారథి..'జీవీఆర్'!

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః కళాసారథి గుదిబండి వెంకటరెడ్డి (జీవీఆర్)అని నగరంలోని ప్రముఖ సంస్థల అధినేతలు కీర్తించారు. జీవీఆర్ 84వ పుట్టినరోజు వేడుకలు త్యాగరాయగానసభలో ఘనంగా నిర్వహించారు. 30కి పైగా నగరంలోని వివిధ కళాసేవా సంస్థల అధినేతలు ఈ వేడుకలో పాల్గొని జీవీఆర్‌ను ఆత్మీయంగా సత్కరించారు. ఏపీ అధికార భాషాసంఘం పూర్వ అధ్యక్షులుపి.విజయబాబు, డా.వోలేటి పార్వతీశం(ప్రసార కళాప్రవీణ), డా.పాలకుర్తి మధుసూదన్‌రావు(దూరదర్శన్), రేలంగి నరసింహారావు(సినీదర్శకులు), పొత్తూరి సుబ్బారావు(కవి),డా.బీవీ పట్టాభిరామ్, డా.కేతవరపు రాజ్యశ్రీ(కవయిత్రి), అతిథులుగా హాజరయ్యారు. నగరంలోని పలు సంస్థల అధ్యక్ష,ప్రధానకార్యదర్శులు పాల్గొన్నారు. ఆమని బృందంచే సినీసంగీత విభావరి నిర్వహించారు. లక్ష్మీశ్రీనివాస్ వీణావాద్యకచేరి నిర్వహించారు. శ్రీనివాస్ రామరాజు (ఛైర్మెన్‌కమిటీ), డా.వంశీరామరాజు ఈ వేడుకను సమన్వయం చేసారు. సాంస్కృతిక రంగంలో ప్రవేశించి 65సంవత్సరాలు పూర్తిచేసుకున్నారు జీవీఆర్.కుందేరు కృష్ణాజిల్లాలో 1942ఏప్రిల్2న కుందేరు లో జన్మించారు జీవీఆర్.ఉమ్మడి సచివాలయంలో వివిధ హోదాల్లో వృత్తిరీత్యా బాధ్యతలు నిర్వహించారు. ఉపకార్యదర్శిగా 2000సంవత్సరంలో పదవీవిరమణ చేసారు. 1995–2009(ఆరాధన సంస్థ), 2002–జీవీఆర్ ఆరాధన కల్చరల్ ఫౌండేషన్‌స్థాపన. కళాసారథి, కళావశిష్ట, కళాతేజ, కళామైత్రేయ బిరుదులతో వివిధ సంస్థలు జీవీఆర్‌ని సత్కరించాయి. ప్రముత్వ, ప్రైవేట్ సంస్థలు వివిధ సందర్భాల్లో జీవీఆర్‌ను ఘనంగా సత్కరించాయి. తన పుట్టిన రోజును కళాసంస్థలు తరలి వచ్చి ఆత్మీయంగా జరపడం పట్ల జీవీఆర్ సంస్థలకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆపదలో ఉన్నవారికి ఆర్థిక సహాయం

**ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు పిట్టల పాండు ముదిరాజ్**

కందుకూరు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 02): ఆపదలో ఉన్నవారికి ముదిరాజ్ సంఘం అండగా ఉంటుందని కందుకూరు మండలం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పిట్టల పాండు ముదిరాజ్ అన్నారు. మండలంలోని నేదునూర్ గ్రామ నివాసి పోలేమోని కుమార్ మరణించిన విషయం తెలుసుకున్న తీసుకున్న మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పాండు ఆధ్వర్యంలో మండలంలోని గ్రామాల కుల బంధువులు కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి 54 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శిలు ఢిల్లీ శ్రీధర్, కొరివి సురేందర్, యూత్ అధ్యక్షులు కాకి మధు, సన్నీల వెంకటేశం, సుదర్శన్, ఉదయ్, ఈసరీ శ్రీనివాస్,గణేష్, లు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE - CUM - V ADDL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS MEDCHAL MALKAJGIRI DISTRICT, UPPAL, :: AT :: L.B. NAGAR**
**O.S. NO. 287 OF 2025**

Between:-
**1. Avvaru Jankai** W/o. Late A. Ravindra Charyulu Aged about 60 years, Occ: Housewife,
**2. Gattu Gayathri** W/o. G. Gopala Charyulu Aged about 40 years, Occ: Housewife
Both are R/o. H.No.8-43/5/21, Plot No.304, Balaji Enclave, West Balaji Hills, Near HP Petrol Bunk, Boduppal, Medchal-Malkajgiri District. Telangana State-500039. **...Plaintiffs**
And
**1. The Tahasildar,** Uppal Mandal, Ranga Reddy District, T.S.
**2. All Concerned. ...Defendants**

**NOTICE**

The plaintiff herein had filed the above suit for declaration to declare them as legal heirs of **Late A. Ravindra Charyulu** S/o A. Ranga Charyulu against concerned (d2). The Hon'ble Court was Pleased to order for Substitute service for any objection from anybody and posted the matter to **22-04-2025.** Hence, if any one got any objection are requested to appear before the above said Hon'ble Court at **10:30 am.** on the said date either personally or through your authorized council, for submitting your claim or other - wise the matter will be adjudicated as per law.
Hence, this notice.

(BY ORDER OF THE COURT)

**M/s. P.V. CHOWDARY**
**P. RAJENDRA BABU**
**Advocates**
H.No.B-54, Road No.8, Huda Colony, Kothapet, Saroornagar, Hyderabad-500035, **Mobile No.8019874479.**

# సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు ఘన నివాళులు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: బీజేపీ ఓబీసీ మోర్చా మల్కాజిగిరి అసెంబ్లీ కన్వీనర్ పి.కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో మౌలాలి భరతనగర్ చౌరస్తాలో సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీ కే మహేష్ ముదిరాజ్ హాజరై సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా బహుజనుల అభ్యున్నతికి, రాజ్యాధికారం కోసం సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన సేవలను, పోరాటాన్ని వారు కొనియాడారు. ఈ కార్యక్ర మంలో మాజీ కౌన్సిలర్లు బీజేపీ సీనియర్ నాయకులు డాక్టర్ నరసింహగౌడ్, గౌలికర్ ఆనంద్, నాయకులు మంగేష్, గున్నాల లక్ష్మ ణ్ గౌడ్, విఠోబా, లింగారావు, గోపాలకృష్ణ యాదవ్, గాంధీనగర్ శీను, సంతోష్, గడప నవీన్, జగదీష్ యాద వ్, కిరణ్ యాదవ్, బళ్లారి వెంకట్, మహేష్ , శ్రీనివాస్ ముదిరాజ్, వంశీరెడ్డి, అఖిల్ భర ద్వాజ్, అభిషేక్ ఠాకూర్, పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య కళాశాల యాజమాన్యంపై చర్యలేవి

## డా. పబ్బతి శ్రీ కృష్ణ



హైదరాబాద్/ మేజర్ న్యూస్: దళిత ఉద్యోగి పైన అక్రమ కేసులు పెట్టిన శ్రీ చైతన్య కాలేజీ యాజమాన్యం పైన చర్య తీసుకోవాలని తెలంగాణా ఎస్సి ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య ను కలిసిన మాల మహానాడు జాతీయ అధ్యక్షులు డాక్టర్ పబ్బతి శ్రీకృష్ణబుధవారం ఆయనను కలిసిన అనంతరం డా. పబ్బతి మాట్లాడుతూ, ఎస్సి మాల కులానికి చెందిన రెబ్బ నాగరాజు కూకట్ పల్లి లోని శ్రీ చైతన్య కాలేజీ, కేపీహెబి వాగ్దేవి లో ప్రిన్సిపాల్ గా పనిచేసేవాడని పబ్బతి గుర్తు చేశారు. కళాశాల ఎ జి ఎమ్, జి రవికుమార్, డీన్. డి శంకర్ రావులు రెబ్బ నాగరాజు అయిన తినను కులం పేరుతోదూశించడమే కాకుండా తనను మానసికంగా వేధించారాని ఆరోపించారు. తనను కళాశాల ఉద్యోగుల ముందు కులం పేరుతో తిట్టారని, ఆ విభాగం నుండి తనను తొలగించడానికి అనేక అవాంచిత కుట్రలుచేశారని, తొలగించేందుకు తప్పుడు కేసులు పెట్టి వే ధించారాని పబ్బతి ఆయన తరువున పేర్కొన్నారు. సదరు వ్యక్తులపైన ఎస్సి ఎస్టీ అట్రోసిటి కేసులు కూకట్పల్లి హౌసింగ్ బోర్డు పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేస్తే, ఇద్దరు వ్యక్తులపైన ఎఫ్ ఐ అర్ ఐయ్యిందని, అందులో నుండి, కళాశాల ఎ జి ఎమ్, రవికుమార్, పేరును ఛార్జ్ షీట్ లో పేర్కొనలేదని ఆరోపించారు. తన మీద కౌంటర్ కేసులు వి. లక్ష్మి చందన అనే మహిళా చేత అక్రమ కేసులు పెట్టి నేటికీ వేడిస్తున్నారని, దయచేసి తనను కాపాడాలి అని బాధ్యుడు చైర్మన్ ముందు వాపోయారు. ఈ విషయం లో ఎస్సి ఎస్టీ అట్రోసిటి కేసు, ఛార్జ్ షీట్ లో ప్రధాన ముద్దాయిని తప్పించకుండా చర్యలు తీసుకొని బాధ్యునికి న్యాయం చేయాలనీ పబ్బతి చైర్మన్ తోమాట్లాడారు. రెబ్బ నాగరాజు కుటుంబానికి ఎలాంటి హాని జరిగినా శ్రీ చైతన్య యాజమాన్యానిదే పూర్తి బాధ్యత అని పబ్బతి హెచ్చరించారు. నాగరాజుకు అన్ని విధాలుగా అండగా ఉంటాం. అని డాక్టర్ పబ్బతి పేర్కొన్నారు.

# బీసీ హక్కుల సాధనకై న్యూఢిల్లీ ధర్నా ప్రభుత్వ వైఖరి తనకు అనుకూలంగా మార్చుకునే వైనం

## డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు



సోమాజిగూడ/మేజర్ న్యూస్: తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లుల అమలుపై రాష్ట్ర ప్రభుత్వం సాధికారికంగా ముందడుగు వేయకుండానే,రాష్ట్ర గవర్నర్తో బీసీ బిల్లులను ఆమోదింపజేసే ప్రయత్నాన్ని సీరియస్గా చేయకుండా, రాజకీయ ప్రహసనంగా వ్యవహరించడాన్ని రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు తప్పు పట్టారు. కేంద్ర ప్రభుత్వం బీసీల విషయమై గణనీయంగా చేసింది ఏమీ లేదు. బీసీలకు అనుకూలంగా వ్యవహరించలేదు.దేశం మొత్తం బీసీలు కులగణనను డిమాండ్ చేస్తుంటే కూడా కేంద్రం పట్టించుకోకపోవడం బాధాకరం. అయినా, ఈ సమయంలో కేంద్రంపై విమర్శలు చేయడం సరైనది కాదు అని అన్నారు. బిల్లును 9వ షెడ్యూల్లో చేర్పించేందుకు కేంద్రంతో సుహృద్భావంతో వ్యవహరించి, రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేయాల్సిన అవసరం ఉంది, అని డా. వకుళాభరణం స్పష్టం చేశారు.ఢిల్లీలో బీసీ సంఘాలు నిర్వహించిన ధర్నా శాంతియుతంగా, నిబద్ధతతో సాగిందని, ప్రజాస్వామ్యబద్ధంగా ముందుకెళ్లే ధర్మపోరాటంగా అభివర్ణించారు.బీసీలు చేస్తున్నది ధర్మపోరాటమేనని, ఇది రాష్ట్రంలో బీసీ చైతన్యానికి ప్రతీకగా, రానున్న రోజులలో రాజ్యాధికార సాధనకు నిదర్శనంగా నిలుస్తుందన్నారు.అయితే, ఆ ధర్నాను అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు, మంత్రులు, ప్రజాప్రతినిధులు రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన విమర్శించారు.బిల్లులు గవర్నర్ ఆమోదం పొందకముందే ఢిల్లీకి వెళ్లి ధర్నాలు చేయడం వల్ల బీసీలకు న్యాయం జరగదని, ప్రజలను తప్పుదారిలో నడిపించే అవకాశాన్ని ప్రభుత్వానికి ఇవ్వడం సముచితం కాదు అని డా. వకుళాభరణం తెలిపారు.రాష్ట్రంలో కుల గణన చేపట్టడం గొప్ప విషయం. అయితే ఎన్నో సూచనలు చేసినప్పటికీ, పెడ చెవినా రాష్ట్ర ప్రభుత్వం తనదైన నిర్లక్ష్య వైఖరిని కొనసాగించడం పట్ల మేము వ్యతిరేకం వ్యక్తం చేయక తప్పడం లేదు. జరిగిన పొరపాట్లను సరైన రీతిలో సరిదిద్దే పని చేయలేదు, అన్నారు డా. వకుళాభరణం. 56 శాతం జనాభా ఉన్నా 21 శాతం మాత్రమే రిజర్వేషన్ తెలంగాణలో బీసీల జనాభా 56 శాతానికి పైగా ఉన్నా, విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్ 29 శాతానికి మించదు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ప్రస్తుతం 21 శాతమే రిజర్వేషన్ ఉంది. ఈ అసమానతల నేపథ్యంలో 42 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లులను శాసనసభ, మండలిలో ఏకగ్రీవంగా ఆమోదించినట్టు గుర్తు చేశారు. కుల గణాంకాల ఆధారంగా తీసుకొచ్చిన ఈ బిల్లులు శాస్త్రీయంగా, న్యాయబద్ధంగా ఉన్నాయని స్పష్టం చేశారు. **గవర్నర్ ఆమోదం తర్వాతే కేంద్రం చర్యలు** : తమిళనాడులో 69 శాతం రిజర్వేషన్ చట్టాన్ని 9వ షెడ్యూల్లో చేర్చినట్టు, తెలంగాణ బిల్లును కూడా కేంద్రం 9వ షెడ్యూల్లో చేర్చాలంటే గవర్నర్ ఆమోదం అనంతరం చట్టం అమల్లోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. గవర్నర్ ఆమోదం లేకుండానే కేంద్రాన్ని లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేయడం రాజ్యాంగ వ్యవస్థకు విరుద్ధమని హెచ్చరించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం ఆందోళనకరం బిల్లులు తెచ్చినప్పటికీ, వాటి అమలుకు అవసరమైన ప్రక్రియలో ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని విమర్శించారు. గవర్నర్ ఆమోదం కోసం అధికారిక కృషి లేకుండా, ప్రత్యక్ష న్యాయ చట్ట ప్రక్రియలు చేపట్టకుండా, ప్రజల్లో కేంద్రంపై వ్యతిరేకత సృష్టించేందుకు ప్రభుత్వం ప్రయత్నించడం నిర్వీర్యతకు దారితీస్తుందని హెచ్చరించారు. బీసీ హక్కులను నిర్వీర్యంగా మారకుండా రక్షించాలంటే ప్రభుత్వం చట్టబద్ధమైన మార్గాన్ని అనుసరించాలని డా. వకుళాభరణం అన్నారు.చివరగా 42 శాతం రిజర్వేషన్ సామాజిక న్యాయం సాధనలో కీలకమైన అడుగు.దీనిని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం సమంజసం కాదు. గవర్నర్ ఆమోదం వచ్చిన తర్వాతే కేంద్రంతో చర్చలు జరిపి, పార్లమెంట్ ద్వారా 9వ షెడ్యూల్లో చేర్చే ప్రక్రియను ప్రారంభించాలి. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రామాణిక గణాంకాలు, న్యాయపరమైన నివేదికలు, విధివిధానాలు సిద్ధం చేయాలి. పార్లమెంట్ రెండు సభల్లో ఆమోదం పొందే ప్రక్రియను తేలికగా తీసుకోవడం అనవసరం. రాజకీయ ప్రచారాలతో కాదు, చట్టపరమైన ధోరణితో, కేంద్రంతో సుహృద్భావంతో ముందుకు సాగాలి. లేకపోతే బీసీలకు అన్యాయం జరగే ప్రమాదం లేకపోలేదు, అని డా. వకుళాభరణం హెచ్చరించారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మధుయాష్కి గౌడ్ ఆదేశాల మేరకు లబ్ధిదారుకు కాంగ్రెస్ నాయకులు సిఎంఆర్ఎఫ్ చెక్ అందజేశారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ హయత్ నగర్ డివిజన్ అధ్యక్షుడు చిన్న గౌని రవీందర్ గౌడ్ హుడా సాయి కాలనీ కి చెందిన కనకమెడల నాగేశ్వరరావుకి చెక్కును అందజేశారు. కార్యక్రమంలో బి.ఎన్.రెడ్డి డివిజన్ ప్రెసిడెంట్ మకుటం సదాశివ, వనస్థలిపురం డివిజన్ ప్రెసిడెంట్ కుట్ల నరసింహ, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ ఎల్బీనగర్ నియోజకవర్గం దాసు మనోజ్ కుమార్ పాల్గొన్నారు.

# స్వచ్ఛతపై కార్పోరేటర్ సమీక్ష



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ హిమాయత్ నగర్ డివిజన్లోని తన కార్యాలయంలో పారిశుద్ధ్యం పై సమావేశం నిర్వహించారు. బుధవారం జరిగిన ఈ సమావేశంలో ఏ ఎం ఓ హెచ్ జ్యోతిబాయ్, ఇతర పారిశుద్ధ్య ఎస్ఎఫ్ఐ లతో మాట్లాడారు. డివిజన్లో పారిశుద్ధ్యం 100% జరగాలని సూచించారు. వాణిజ్య సముదాయాల ప్రాంతంలో కాకుండా బస్తీలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. పారిశుద్ధ్యంలో రాజీ పడబోనని వారితో అన్నారు.

# ఒడిస్సీ టెక్నాలజీస్ నుంచి డిజిటల్ భద్రతలో విప్లవాత్మక పరిష్కారాలు



బంజారాహిల్స్, మేజర్న్యూస్ : చెన్నైకి చెందిన ఒడిస్సీ టెక్నాలజీస్ లిమిటెడ్ డిజిటల్ భద్రతా సమస్యలకు సమాధానంగా ఎక్సోర్సైసెన్ మెయిల్, ఎక్సోర్సైసెన్ స్పాట్ అనే రెండు సరికొత్త సాఫ్ట్వే ర్లను విడుదల చేసింది. ఈ ప్రొడక్ట్స్ 200 మిలియన్ల ఈమెయిల్ వినియో గదారులు, 1 బిలియన్ మొబైల్ యూజర్లకు మోసాల నుంచి రక్షణ కల్పించనున్నాయి. కంపెనీ సీఎండీ బీ. రాబర్ట్ రాజా మాట్లాడుతూ, డిజిటల్ ఐడెంటిటీ అసమానత కారణంగా ఆన్లైన్ మోసాలు పెరుగుతున్నాయని, తమ కొత్త టెక్నాలజీ దీనికి పరిష్కారమని తెలిపారు. వైస్ ప్రెసిడెంట్ శివకుమార్ సుబ్రమణియన్ ప్రకారం, ఈమెయిల్, ఎస్ఎంఎస్ సందేశాలను డిజిటల్ సంతకం ధృవీకరణ ద్వారా మరింత భద్రంగా మార్చే ఈ పరిష్కారాలు, ఫిన్టెక్, హెల్త్కేర్, లీగల్ వంటి కీలక రంగాల్లో విస్తృతంగా ఉపయోగపడతాయి. సీనియర్ ప్రొడక్ట్ మేనేజర్ రమేష్ ప్రసాద్ మాట్లాడుతూ, అంతర్జాతీయ భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా రూపొందించిన ఈ సాఫ్ట్వేర్లు, వ్యక్తిగత వినియోగదారులకు ఉచిత ధృవీకరణ సేవలను అందిస్తాయని పేర్కొన్నారు. టెక్నికల్ లీడ్ అనిరుద్ శర్మ తెలిపినట్టు, ఎక్సోర్సైసెన్ టెక్నాలజీ ఆన్లైన్ ఐడెంటిటీ థెఫ్ట్, డిజిటల్ బ్లాక్మెయిల్, రాన్సమ్వేర్ దాడులపై ప్రభావవంతమైన రక్షణ కల్పించనుంది.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహరాజ్‌కు ఘన నివాళి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: బహుజన వీరుడు శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహరాజ్ 315 వ వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వ హించారు. గౌతంనగర్ డివిజ న్ పరిధిలోని మల్కాజిగిరి పాత కల్లు కాం పౌండ్ సమీపంలోని సర్దార్ సర్వాయి పాప న్న గౌడ్ విగ్రహానికి పలువురు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.మల్కాజి గిరి నియోజకవర్గం గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ బత్తిని నరసింహగౌడ్ అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఏపిఎస్ ఆర్టీసీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణ గౌడ్, బీజేపీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు వీకే మహేష్ ముదిరాజ్, ఉమ్మ డి తెలుగు రాష్ట్రాల గౌడ సంఘం అధ్యక్షుడు డాక్టర్ చింతల మల్లేష్ గౌడ్ తదితరులు హజ రైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. బహుజనులకు రాజ్యాధికారం సాధన కోసం పోరాడిన గొప్ప నాయకుడు శ్రీ సర్వా యి పాపన్న గౌడ్ అని ఆయన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కృష్ణ గౌడ్, జోగు శ్రీనివాస్,వాసగోని శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వే నంబర్ 145, 163 లో నిర్మాణ అనుమతులు ఇవ్వండి

### మేడ్చల్ కలెక్టర్‌ను కోరిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని కెపిహెచ్బి కాలనీ డివిజన్ హైదర్ నగర్ గ్రామ సర్వే నంబర్ 145, 163 పార్ట్ లలో ఇళ్ల నిర్మాణం కోసం అనుమతులు జారీ చేయాలని స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రును బుధవారం కలిసి కోరారు. గత మార్చి నెల నుంచి ఇక్కడి సర్వే నంబర్ లలోని సాయి నగర్, సర్దార్ పటేల్ నగర్, వసంత నగర్, భగత్ సింగ్ నగర్, సీబీసీఐడీ కాలనీ, ఎన్ ఆర్ ఎస్ ఏ కాలనీ, ఎస్.ఎస్.కాలనీ లలో గత నలభై ఏళ్ల కిందటనే లే అవుట్ చేసి ఇళ్ల స్థలాలు గా అభివృద్ధి చేసారని అన్నారు. అప్పటి నుంచి గత మార్చి నెల వరకు ఇళ్ల నిర్మాణం కోసం గ్రామ పంచాయతీ మొదలుకొని మున్సిపాలిటీలు జిహెచ్ఎంసి వరకు అనుమతులను జారీ చేశారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. గత నెల నుంచి ఇంతవరకు ఇళ్ల నిర్మాణం కోసం అనుమతులను మంజూరు చేయకుండా జిహెచ్ఎంసి అధికారులు కలెక్టర్ వద్దకు ఫైల్ పంపుతున్నారని అన్నారు. అకస్మాత్తుగా అనుమతులను నిలిపివేయడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అనేక సంవత్సరాలుగా లేని సమస్యలు అకస్మాత్తుగా ఎలా వచ్చాయని ప్రశ్నించారు.

# 5న ఇంద్ర పార్క్ వద్ద నిరాహార దీక్ష

### మాదిగలకు మంత్రి పదవి కేటాయించాలని డిమాండ్



సోమాజిగూడ/మేజర్ న్యూస్:రాబోవు మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు మంత్రి పదవులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఈనెల ఐదున ఇందిరాపార్క్ వద్ద నిరాహార దీక్ష చేయనున్నట్లు ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర కోఆర్డినేటర్ రత్తయ్య మాదిగ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాదిగలను విస్మరించి మా సామాజిక వర్గమే అయిన ఉప కులాలకు మంత్రి పదవులు కట్టబెడుతున్న ప్రభుత్వాలు ఇకనైనా కళ్ళు తెరచి అసలైన మాదిగలకు మంత్రి పదవి కేటాయించాలని కోరారు. గత 30 సంవత్సరాలుగా మాదిగలకు అన్ని రంగాలలో అన్యాయం జరుగుతుంది అని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు వెలువడగానే వర్గీకరణ మేమే మొదటగా చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి దాన్ని పూర్తి చేయడం హర్షణీయమని అలాగే పెద్ద మనసుతో మాదిగలకు మంత్రి పదవి కేటాయించాలంటూ ప్రభుత్వానికి కోరారు. 5న ఇందిరాపార్ వద్ద వందలాదిమంది నిరాహార దీక్షలో కూర్చుంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ నాయకులు స్వామి దాస్,సుమన్,ప్రదీప్ కుమార్, లింగాల పెద్దయ్య తదితర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ఆకాంక్ష సేవలు? మజ్జిగ వితరణ



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : తీవ్రమైన ఎండల దృష్ట్యా శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యం లో మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. నల్లకుంట రామాలయం వద్దకల ప్రభుత్వ పాఠశాలలో 55 మంది విద్యార్థిని విద్యార్థులకు,ఉపాధ్యాయులకు మజ్జిగ ప్యాకెట్స్ వితరణ చేయడం జరిగింది.గత మూడు సంవత్సరాలుగా ఎండాకాలంలో దేవాలయాల్లో,నాలుగు రోడ్ల కూడళ్లలో మజ్జిగ వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షురాలు పాలపర్తి సంధ్యారాణి తెలియచేశారు. ఎండాకాలం అంతా. 1000 మందికి పైగా మజ్జిగ వితరణ,మంచి నీళ్ళ వితరణ చేయదలచినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రమణ,సుబ్బలక్ష్మి,సునంద పాల్గొన్నారు.

# పాపన్న గౌడ్ 315వ వర్ధంతి ...



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బాల నగర్ లో సర్వాయి పాపన్న 315 వర్ధంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్ పాల్గొని విగ్రహానికి పూలదండతో నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మొగలాయలను ఎదిరించిన మొనగాడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. సబ్బండ వర్గాలతో సొంత సైన్యాన్ని ఏర్పరచుకొని స్వయంపాలన కు పునాదులు వేసిన బహుజన రాజు సర్వాయి పాపన్న అని స్పష్టం చేశారు.

# రాగిజావ పంపిణీ..



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : శ్రీసత్యసాయి సేవాసంస్థ ఆధ్వర్యంలో రాగాజీవ పంపిణీ కార్యక్రమం అశోక్‌నగర్ పార్కు సమీపంలో ప్రారంభించారు.సత్యసాయి నూరవ జయంతిని పురస్కరించుకుని నూరురోజుల పాటు స్వచ్ఛందంగా రాగిజావ పంపిణీ చేస్తున్నారు. సంస్థ ప్రతినిధులు రామకృష్ణ, మధుసూదన్‌రావు, ప్రసాదరెడ్డి, వేణుగోపాల్ తదితరులు ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేస్తున్నారు.

# గురుకుల విద్యార్థులకు బంగారు భవిష్యత్తు

### 8వ తరగతి నుండే ఫౌండేషన్ కోర్సులు



బంజారాహిల్స్,మేజర్ న్యూస్: తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ (%TGSWREIS%) ఆధ్వర్యంలో గురుకుల విద్యార్థులకు కొత్త అవకాశాలు సిద్ధమవుతున్నాయి. సమాజంలో అణగారిన వర్గాలకు చెందిన విద్యార్థులు అత్యున్నత స్థాయికి ఎదిగేందుకు 8వ తరగతి నుండే ఫౌండేషన్ కోర్సులు ప్రారంభించనున్నట్లు %TGSWREIS% కార్యదర్శి డా. వి. ఎస్. అలగువర్షిణి తెలిపారు. ఈ కోర్సుల్లో %IIT, చీజుజుం, జూూం, జజుజుం, ఖూూజ% వంటి ప్రతిష్ఠాత్మక పరీక్షలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. ఇప్పటి వరకు గౌలిదొడ్డి (హైదరాబాద్), కరీంనగర్ %COE% ఇంటర్ కళాశాలల్లో విద్యార్థులు ర్యాంకులు సాధిస్తూ ఉన్నారు. అదే మాదిరిగా రాష్ట్రంలోని మరో 10 గురుకుల కళాశాలల్లో కూడా ఈ కోర్సును అమలు చేయనున్నారు.ఈ ప్రణాళిక అమలు కోసం విద్యా నిపుణుల సూచనలు తీసుకుని, మైక్రో షెడ్యూల్, వీకెండ్ టెస్టులు, వ్యక్తిగత కౌన్సెలింగ్ వంటి ప్రణాళికలు రూపొందించినట్లు %TGSWREIS% అధికారులు వెల్లడించారు. ఈ నిర్ణయం గ్రామీణ, నిరుపేద విద్యార్థులకు గొప్ప అవకాశంగా మారనుంది. ముఖ్యంగా దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు అత్యున్నత స్థాయికి ఎదగడానికి ఇది పెద్ద వేదికగా నిలుస్తుందని గురుకుల సంస్థ అధికారులు విశ్వాసం వ్యక్తం చేశారు.



కెపిహెచ్బీ కాలనీ బిజెపి సీనియర్ నాయకులు బందా విశ్వేశ్వర రావు స్వర్గస్తులైనారు. ఈ విషయం తెలుసుకుని కూకట్ పల్లి నియోజ కవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా తో కలిసి ..కేపిహెచ్బి లో ఆయన నివాసానికి వెళ్లి వారి పార్థివదేహానికి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# సర్దార్ సర్వాయి పాపయ్య గౌడ్ 317వ వర్ధంతి నివాళ్లు అర్పించిన బీజేపీ నాయకులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సర్దార్ సర్వాయి పాపయ్య గౌడ్ 317 వ వర్ధంతి సికింద్రాబాద్ నియోజకవర్గం సీతాఫలమండి నందు ఆకారం రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహాంకాళి సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షులు భరత్ గౌడ్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి విచ్చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపయ్య గౌడ్ దేశం కోసం రాజ్యం కోసం ఆయన చేసిన పోరాటాలను త్యాగాలను గుర్తు చేశారు. ఆనాడు మొగల్ సామ్రాజ్యాన్ని నిజాం నవాబులను ఎదిరించి పోరాడిన ఘనుడు సర్దార్ పాపన్న అని కొనియాడారు. దేశం కోసం ధర్మం కోసం అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసిన మొగల్ సామ్రాజ్యవాదులను తరిమికొట్టిన ఘనత సర్వాయి పాపన్న గౌడ్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి, రావమల్ల కృష్ణమూర్తి, కనకట్ల హరి, వెంకటేష్ గౌడ్, పాచయ్య, మేకల కీర్తి హర్ష కిరణ్, హనుమంతు ముదిరాజ్, సౌందర్య, ప్రభు గుప్తా, సతీష్ ముదిరాజ్, బిక్షపతి యాదవ్ తదితరులు మరియు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 'సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్' ఆశయ సాధనకు కృషి

## కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : బహుజనులు అందరూ ఐక్యంగా ఉండి విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఆశయ సాధన కు కృషి చేద్దామని మౌలాలి డివిజన్ కార్పొ రేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ అన్నా రు. బుధవారం బీజేపీ మౌలాలి డివిజన్ అధ్య క్షుడు శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కార్పొరేటర్ కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి కార్పొరేటర్, బీజేపీ నాయకులతో కలిసి పూలమాలవేసి ఘనం గా నివాళులర్పించారు. అనంతరం కార్పొరే టర్ సునీత శేఖర్ యాదవ్ మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాలను ఏకం చేసి రాజ్యాధికారాన్ని అందించిన ఘనత సర్దార్ సర్వా యి పాపన్నగౌడ్ కే దక్కుతుందన్నారు. రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఏలిన అప్పటి బ్రిటీష్ ప్రభు త్వంచే గొప్పగా కీర్తించ బడిన వీరుడు సర్వాయి పాపన్నగౌడ్ అన్నా రు. అనాటి నిరంకుశ రాజరికపు పాలకులకు వ్యతిరేకం గా బడుగు, బలహీన వర్గాలను ఏకం చేసి గోల్కొండ కోటతో పాటు తెలంగా ణ ప్రాంతంలోని సుమారు 32 కోటలను జయించారని ఆమె తెలిపారు. ఈ కార్యక్ర మంలో బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకులు గున్నాల లక్ష్మణ్ గౌడ్, సింగం లింగారావు, పూలపల్లి జగదీష్ యాదవ్, కిరణ్ యాదవ్, సాయిబాబా, వెంకటేష్ నేత, శ్రీనివాస్ యాద వ్, వంశీధర్ రెడ్డి, అభిషేక్, అఖిల్, భరద్వాజ్, మల్లారెడ్డి, ఒగ్గు మురళి, బండ మహేష్, ఉద య్ కుమార్ గౌడ్, బబిత, సహదేవ్, షబ్బీర్ అలీ, కాజా, తదితరులు పాల్గొన్నారు.

## వేసవికాలంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం ఓ పుణ్యకార్యం : రాణా ప్రతాప్

నిజాంపేట్ మేజర్ న్యూస్ : వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని, దారిన పోయయేవారికి దాహం తీర్చడం, ముఖ్యంగా వేసవికాలంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం ఓ పుణ్యకార్యం అని రాణా ప్రతాప్ అన్నారు. బుధవారం కె పి హెచ్ బి డివిజన్ లోని వసంత్ నగర్ కాలనీ లో బస్ స్టాప్ దగ్గర వసంత్ నగర్ సొసైటీ సహకారంతో కాలనీ మహిళా మండలి చలివేంద్రం నిర్వహిస్తున్నారు. దాతల సహకారంతో ఈ చలివేంద్రంలో మంచినీళ్ళు, మజ్జిగ ఇస్తున్నారు. నిజాంపేట్ లోని ఏ కె సి క్లాస్సెస్ (ఐఐటీ ఇన్స్టిట్యూట్) వారు సేవ్ ఎ లైఫ్ (సేఫ్టీ ఫర్ హ్యూమానిటీ) సంస్థ అధ్యక్షుడు రాణా ప్రతాప్ సూరగన ద్వారా విరాళం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి సేవాకార్యక్రమంలో తోచినంత విరాళం ఇచ్చి ఎవరైనా భాగం పంచుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో బాల, శ్రీ సుబ్బారావు దంపతులు, సీత మనోహరి తదితరులు పాల్గొన్నారు.



# పాపన్న గౌడ్‌కు ఘన నివాళులు



ఎర్రగడ్డ , మేజర్ న్యూస్. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315వ వర్ధంతిని పురస్క రించుకొని కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు దూడల రవి గౌడ్ ఆద్వర్యంలో ఆ పార్టీ నేతలు, గౌడ సంఘం సభ్యులు పాపన్న గౌడ్ చిత్ర పటం వద్ద పుష్పాలతో ఘనంగా నివాళులు అర్పించారు. హేమావతినగర్ చౌరస్తాలో బుదవారం జరిగిన ఈ కార్యక్రమంలో కాసిం, సలాం, పోతరాజు నర్సింగ్ రావు, సురేష్ గౌడ్, నహీం, రషీద్, యాదగిరి యాదవ్, వెంకట స్వామి, మంథన్, మదు గౌడ్, హనుమంత్ రావు, శశి కుమార్, యాకమ్మ, మేరి, రాజమణి తదితరులు పాల్గొన్నారు.

# 5 న గజల్, నృత్య, సంగీత ఉత్సవాలు

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఈ నెల 5 న హైదరాబాద్, చారిత్రాత్మక చౌమహల్లా ప్యాలెస్ లో జంట నగరాల కళా ప్రియుల కోసం గజల్, నృత్య మరియు సంగీత ఉత్సవాలు చౌమహల్లా ప్యాలెస్ సౌజన్యంతో పరిచాయ్ ఆర్ట్స్ ఫౌండేషన్ నిర్వహిస్తుందని ఫౌండర్ ట్రస్టీ జైవంత్ నాయుడు తెలిపారు. భారతీయ శాస్త్రీయ సంగీతం, గజల్, నృత్యం ద్వారా సాంప్రదాయాన్ని కాపాడటం, ఆవిష్కరణలను ప్రోత్సహించడం మరియు భారతీయ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రచారం చేయడం లక్ష్యంగా ఈ ఒక రోజు ఉత్సవాలు భారతదేశంలోని ప్రఖ్యాత కళాకారులచే నిర్వహిస్తున్నామని అన్నారు. ఏప్రిల్ 5న సాయంత్రం 6.30 గంటలకు ప్రారంభమౌతాయని, భారతదేశ ప్రముఖ కళాకారులూ న్యూఢిల్లీ నుండి పండిట్ రాజేంద్ర గంగాని (కథక్), భోపాల్ నుండి పండిట్ ఉమాకాంత్ మరియు అనంత్ గుండెచా (ధ్రుపద్) మరియు హైదరాబాద్ నుండి యువ సంచలనం జ్యోతి శర్మ (గజల్) ఈ ఉత్సవంలో ప్రదర్శనలు ఇస్తున్నారని వెల్లడించారు. సంగీతం, నృత్యం భారతీయ సంస్కృతిలో అంతర్భాగం గుర్తించి చౌమహల్లా ప్యాలెస్ యాజమాన్యం హైదరాబాద్ కళ ప్రియుల కోసం ఇకపై తరచుగా దాని ప్రాంగణంలో సాంస్కృతిక



కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణహించిందని అందులో భాగమే ఈ గజల్, నృత్య మరియు సంగీత ఉత్సవాలు అని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్నవారు ఏప్రిల్ 3 మరియు 4 తేదీలలో ప్యాలెస్ ప్రవేశ ద్వారం రిసెప్షన్ కౌంటర్ వద్ద ఉచిత ఆహ్వాన కార్డులను తీసుకొని రావాలని జైవంత్ నాయుడు చెప్పారు.

# శ్రీ సీతారాముల శోభాయాత్రను విజయవంతం చేయాలి



నల్లకుంట, మేజర్ న్యూస్,: శ్రీ రామ నవమి ఉత్సవ సమితి, అంబరపేట ఆధ్వర్యంలో ఏప్రిల్ 6వ తేది ఆదివారం 3 గంటలకు జరిగే శ్రీ సీతారాముల శోభాయాత్ర కార్యక్రమానికి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని పలువురు వక్తలు విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు బుధవారం అంబరపేట నియోజకవర్గం, నల్లకుంట డివిజన్ లోని నర్సింహ్మబస్తీలో స్థానికులను కలిసి కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మహేందర్,లక్ష్మన్, గణేష్, నర్సింగ్ రావు,వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు నిర్మాణం ప్రారంభం



హయత్ నగర్, మేజర్ న్యూస్: మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ఎస్డిఎఫ్ నిధులు మంజూరు కావడంతో సిసి రోడ్డు నిర్మాణం ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ చండూరు మున్సిపాలిటీ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్ తెలిపారు. బుధవారం ఆయన ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని నాలుగవ వార్డు జంగాల కాలనీలో సిసి రోడ్డు నిర్మాణ ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ తోటి సుజాత వెంకటేష్ యాదవ్, నల్గొండ ట్రస్మా అధ్యక్షులు కోడి శ్రీనివాసులు, మాజీ సర్పంచులు కోడి గిరిబాబు, నల్లగంటి మల్లేశం, కాంగ్రెస్ నాయకులు కారింగు రామ్మూర్తి, ఇరిగి వెంకటేశం బెల్లంకొండ శేఖర్, వెంకటేష్, కిరణ్ కుమార్, ఇరిగి ప్రశాంత్, ఇరిగి శంకర్ , పర్వతం బాలకృష్ణ, పర్వతం నర్సిహ్మ, పర్వతం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జలమండలిలో 10 మంది ఉద్యోగులు పదవీ విరమణ



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): జలమండలిలో 10 మంది ఉద్యోగులు పదవీ విరమణ పొందారు. బోర్డులో వివిధ స్థాయుల్లో పని చేస్తూ రిటైర్ అయిన వీరిని ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో అధికారులు, సిబ్బంది ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. పదవీ విరమణ ద్వారా లభించే గ్రాట్యూటీ వంటి తదితర ప్రయోజనాల్ని చెక్కు రూపంలో అందజేశారు. పదవీ విరమణ తర్వాత కుటుంబ సభ్యులతో నాణ్యమైన సమయం గడపాలని, జీవితం సంతోషంగా ఉండాలని వారు ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో పీ అండ్ ఏ సీజీఎం మహ్మద్ అబ్దుల్ ఖాదర్, జీఎం సరస్వతి, ఉద్యోగుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అలుపెరగని పోరాట యోధులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ – బాబా ఫసియుద్దీన్



ఎర్రగడ్డ , మేజర్ న్యూస్. ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులకు చలించి వారి కష్టాలను దూరం చేయడానికి అలుపెరగని పోరాటం చేసిన యోధులు సార్ధర్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు బోరబండ డివిజన్ కార్పొరేటర్, నగర మాజీ డిప్యూటి మేయర్ బాబా ఫసియుద్దీన్. పాపన్న గౌడ్ 315వ వర్ధంతి సందర్భంగా బోరబండ సైట్ 2లో గల స్వాయి పాపన్న గౌడ్ కమ్యూనిటీ హాల్ వద్ద బుదవారం స్థానిక గౌడ సంఘం అధ్యక్ష్యులు లక్ష్మణ్ గౌడ్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమంలో బాబా ఫసియుద్దీన్ ముఖ్యఅతిధిగా పాల్గొని పాపన్న గౌడ్ విగ్రహానికి పూల మాలతో ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బాబా మాట్లాడుతూ ధైర్యసాహసాలకు నిజమైన నిర్వచనంగా నిలుస్తు బహుజనుల ఆశయ సాధనకోసం ఔరంగజేబ్‌తో పోరాడి ఆనాటి పాలకుల గుండెల్లో గుబులు పుట్టించిన ప్రజా నాయకుడు సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ అని గుర్తు చేశారు. లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తులు తమ ఆరాధ్య దైవంగా కొలుస్తున్న సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటుకు అలాగే కమ్యూనిటీ హాల్‌కు సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టడానికి బాబా ఫసియుద్దీన్ చేసిన కృషిని ఎన్నటికి మరచిపోలేమని పేర్కొంటు బాబాకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గణేష్ , కాసుల మహేష్ గౌడ్, ప్రభు గౌడ్, శంకర్ గౌడ్, జంగయ్య గౌడ్, వెంకటేష్ గౌడ్, పలు బస్తీల అధ్యక్ష్యులు ఆనంద్, దేవేందర్, బాలు, రవిందర్, అనిల్ గౌడ్, సంతోష్ , ఫిరోజ్, ఖాదర్, బాస్కర్, మున్న, ఖలీం, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఫోటో 2 ఎర్రగడ్డ 1 పేరుతో ఉంది

# పేలుడు పదార్థాలు, పేల్చే పద్ధతులపై అవగాహన

## రెండు రోజుల సాంకేతికత మార్పిడి కార్యక్రమంలో వక్తలుగా పరిశ్రమ-విద్యా నిపుణులు



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి : గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'గనులు-క్వారీ పరిశ్రమ కోసం మౌలిక సదుపాయాలు, పేలుడు పదార్థాలు, పేల్చే పద్ధతుల'పై మే 9-10 తేదీలలో రెండు రోజుల సాంకేతికత మార్పిడి కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో పేలుడు సాంకేతికతలో పురోగతులు, ఉత్తమ పద్ధతులను అన్వేషించడానికి పరిశ్రమ నిపుణులు, విద్యావేత్తలు, నిపుణులను ఒకచోట చేర్చడం లక్ష్యంగా పెట్టుకున్నట్టు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. ప్రాజెక్టు మేనేజర్లు, బ్లాస్టింగ్ ఇంజనీర్లు, నియంత్రణ సంస్థలు, అమలు చేసే ఏజెన్సీలు, తవ్వకం కాంట్రాక్టర్లు, పేలుడు పదార్థాల తయారీదారులు, ఇన్ స్ట్రుమెంటేషన్ నిపుణులు, విద్యావేత్తలు, పరిశోధకులు తదితరులు జ్ఞానాన్ని మార్పిడి చేసుకోవడానికి, అనుభవాలను పంచుకోవడానికి, భారతీయ పరిశ్రమలో బ్లాస్టింగ్ టెక్నిక్ లను మెరుగుపరచడంపై వ్యూహరచన చేయడానికి ఒక ప్రత్యేక వేదికగా ఈ కార్యక్రమం తోడ్పడనుందన్నారు.

బ్లాస్ట్ డిజైన్, ఫలితాలలో భూగర్భ శాస్త్రం పాత్రబీ పేలుడు పదార్థాలు, ప్రారంభ పరికరాలలో పురోగతిబీ ఉపరితరం-భూగర్భ తవ్వకాల కోసం బ్లాస్ట్ డిజైన్‌బీ బ్లాస్ట్ ఫలితాల అంచనాబీ బ్లాస్టింగ్-ఉపశమన వ్యూహాల యొక్క పర్యావరణ ప్రభావాలుబీ బ్లాస్ట్ నష్టం- ముందస్తు అంచనా-నియంత్రణ చర్యలుబీ నీటి కింద బ్లాస్టింగ్ టెక్నాలజీబీ పట్టణ వాతావరణంలో బ్లాస్టింగ్ పద్ధతులు అనే అంశాలపై ఈ నిపుణుల మార్గదర్శనం ఉంటుందని వివరించారు.

ఈ కార్యక్రమంలో ప్రఖ్యాత నిపుణులు రిసోర్స్ పర్సన్లుగా పాల్గొంటారని, వారిలో గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వేదాల రామ శాస్త్రిబీ బెంగళూరులోని జాతీయ రాక్ మెకానిక్స్ సంస్థ పూర్వ డైరెక్టర్ డాక్టర్ హెచ్.ఎస్. వెంకటేష్‌బీ ఎన్ఐటీ రూర్కెలా ప్రొఫెసర్ సింగం జయంతుబీ వారణాసిలోని ఐఐటీ-బనారస్ హిందూ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ సంజయ్ శర్మబీ నాగపూర్ లోని సీఎస్ఐఆర్-మైనింగ్-ఇంధన పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ ఎం. రాములుబీ నాగపూర్ విశ్వేశ్వరయ్య ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రొఫెసర్ ఎన్.ఆర్. థోటే తదితరులు పాల్గొంటారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమం గనులు, క్వారీ పరిశ్రమలలో అత్యాధునిక పరిణామాలపై లోతైన అవగాహన పొందడానికి, బ్లాస్టింగ్ టెక్నాలజీ ఆవిష్కరణల గురించి తెలుసుకోవడానికి ఒక విలువైన అవకాశంగా అభివర్ణించారు. ఇందులో పాల్గొనాలనే ఆసక్తి ఉన్నవారు, ఇతర వివరాల కోసం డాక్టర్ జి. జ్యోతికుమారిని 97019 28209ను సంప్రదించాలని, %jganta@gitam.edu%కు ఈ-మెయిల్ చేయాలని, లేదా వెబ్ లింక్ %https://forms.gle/ bcdoyFpJfNLLgj9G%6. ను సందర్శించాలని సూచించారు.

# 13న జల విహార్‌లో మున్నూరు కాపు మహా గర్జన సన్నాహక శిబిరం

సోమాజిగూడ /మేజర్ న్యూస్ : ఈ నెల 13 న జల విహార్ లో మున్నూరు కాపు లకు రాజకీయంగా ఆర్థికంగా జరుగుతున్న అన్యాయం వాటికి పరిష్కార మార్గాలను గురించి చర్చించేందుకు గాను సన్నాహక శిబిరం ను నిర్వహిస్తున్నామని కాపు సంఘాల నాయకులు తెలిపారు . ఈ కార్యక్రమంలో మహా గర్జన కార్యక్రమ పోస్టర్ ను ఆవిష్కరణ చేయనున్నట్లు వారు పేర్కొన్నారు . ఈ సందర్భంగా మున్నూరు కాపులను మోసగించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమైందని తెలంగాణ మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండా దేవయ్య పటేల్ అన్నారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మున్నూరుకాపులపై ప్రభుత్వ తీరును ఎండగట్టారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందే మున్నూరుకాపుల జనాభా 40లక్షల వరకు ఉందని, గడిచిన పది సంవత్సరాల్లో మరో పది లక్షల పైగా పెరిగిందన్నారు. రాష్ట్రంలో ఉన్న 4.20 కోట్ల జనాభాలో కాపు, మున్నూరుకాపుల జనాభా 60 లక్షల వరకు ఉందన్నారు. రాష్ట్రంలో మున్నూరుకాపుల సంఖ్య అత్యధికంగా ఉందని సాక్షాత్తు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ అసెంబ్లీ సాక్షిగా పేర్కొన్నారని, కార్పొరేషన్, హాస్టళ్లు, నిధుల గురించి ప్రస్తావించారని గుర్తు చేశారు. కానీ అవి వట్టి నీటి మూటలే నని గడిచిన సంవత్సర కాలంలో అర్థమైందాన్నారు. ఇప్పటికే ఎన్నికల ముందు అడ్డగోలు హామీలు ఇచ్చి మున్నూరుకాపుల ఓట్లు కొల్లగొట్టి అధికారంలోకి వచ్చిన తర్వాత తమ సామాజికవర్గాన్ని పూర్తిగా విస్మరించిందన్నారు. గత ఎన్నికల్లో సైతం అసెంబ్లీ సీట్ల కేటాయింపుల్లోనూ దోఖా చేసిందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మున్నూరుకాపులకు సముచిత స్థానం కల్పించారని, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రి పదువులు కేటాయించారని, మున్నూరుకాపు మహిళలకు సైతం ప్రాధాన్యతన కల్పించడంతో పాటు కోట్లాది రూపాయల బడ్జెట్ సైతం కేటాయించిందన్నారు. కాని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మున్నూరుకాపుల సంక్షేమానికి రూపాయి కూడా ఇవ్వలేదని, రెండు బడ్జెట్లో కేటాయించింది గుండు సున్నా అని విమర్శించారు. జనాభా దామాషా ప్రకారం కనీసం మూడు మంత్రి పదవులు



ఇవ్వాలని, కాని కనీసం కార్పొరేషన్ చైర్మన్ కు కూడా నోచుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం తమ సామాజికవర్గంపై కక్షగట్టిందని ఆరోపించారు. సమగ్ర కులగణనలో మున్నూరుకాపులకు జరిగిన అన్యాయం మరే సామాజికవర్గానికి జరుగలేదని, సుమారు 60లక్షల వరకు జనాభా ఉంటే కేవలం 13 లక్షలని లెక్కలు చూపించారని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తన సామాజికవర్గంపై ఉన్న శ్రద్ద బీసీ కులాలపై లేదన్నారు. ఈ నెల 13న జలవిహార్లో మున్నూరుకాపుగర్జన సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నామని, ఈ సమావేశానికి అన్ని పార్టీలకు చెందిన వార్డు సభ్యుడి మొదలు ఎంపీ వరకు హాజరవుతున్నారని తెలిపారు. అలాగే మేలో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో పది లక్షల మందితో మున్నూరుకాపులగర్జన నిర్వహించనున్నామని తెలిపారు. ఈ సమావేశంలో మున్నూరుకాపుపోర్టు గర్జన సన్నాహక కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్లు కొత్త లక్ష్మణ్ పటేల్, చందు జనార్ధన్ పటేల్, మున్నూరుకాపు సంఘం అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ సర్దార్ పుటం పురుషోత్తం పటేల్, ప్రముఖ మెజీషియన్ సామల వేణు, తెలంగాణ మున్నూరుకాపు మహాసభ అధ్యక్షులు మణికొండ వెంకటేశ్వర్లు, మున్నూరుకాపు డెవలప్మెంట్ ఫక్షరం అధ్యక్షులు ఎడ్ల రవి పటేల్, మున్నూరుకాపు మహిళా సంఘం అధ్యక్షురాలు బండి పద్మ, బండి సంజీవ పటేల్, వనమాల ప్రవీణ్ పటేల్, ఆకుల వెంకట్రావు, మంగళారపు లక్ష్మణ్ పటేల్, హరిశంకర్, నాయకోటి రాజు, సుంకరి నరహరి పాల్గొన్నారు.

# బిజెపి బంద విశ్వేశ్వరరావు సేవకుడికి ఘనంగా వీడ్కోలు

### అంతిమ యాత్రలో పాల్గొన్న రాంచందర్ రావు మాధవరం కాంతారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం అసెంబ్లీ బాలాజీ నగర్ డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు బంధ విశ్వేశ్వర్ రావు సోమవారం గుండె పోటుతో మరణించారు. ఆయన మరణం పట్ల కూకట్ పల్లి బిజెపి శ్రేణులు ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం వారి పార్థివ దేహానికి తెలంగాణ రాష్ట్ర బిజెపి నాయకులు మాజీ ఎంపి, ఎన్.రామచంద్ర రావు కూకట్ పల్లి నియోజకవర్గం బిజెపి ఇంచార్జీ మాధవరం కాంతారావు పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీకి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. అనంతరం పెద్ద ఎత్తున కార్యకర్తలతో కలిసి అంతిమ యాత్రలో పాల్గొని విశ్వేశ్వర్ రావు కి కడసారి వీడ్కోలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ మహేందర్, బిజెపి నాయకులు పద్మయ్య, మనోహర్, హరిబాబు, ఆర్.ఎస్.ఎస్ సంఘ్ నాయకులు, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ గుర్తుతెలియని వృద్ధుడు మృతి



కాప్రా :మేజర్ న్యూస్ చికిత్స పొందుతూ గుర్తుతెలియని వృద్ధుడు మృతి చెందిన సంఘటన కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై సాయిలు కథనం ప్రకారం... గత నెల 24వ తేదీన కుషాయిగూడ వెంకటేశ్వర స్వామి దేవాలయం సమీపంలో గుర్తుతెలియని వృద్ధుడు అపస్మార్క స్థితిలో పడి ఉన్నాడని సమాచారం వచ్చింది. దీంతో వృద్ధుడి ఆచూకీ కోసం పోలీసులు ఆరా తీయగా గత కొద్ది రోజులుగా బిక్షాటన చేస్తూ గుడి సమీపంలోనే నిద్రిస్తున్నాడని స్థానికులు తెలిపారు. అయితే వృద్ధుడి ఆరోగ్య పరిస్థితి క్షీణించి ఉండటంతో 108 సిబ్బంది సాయంతో గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మార్చి 29వ తేదీన వృద్ధుడు మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అలాగే గుర్తు తెలియని వృద్ధుడి ఆచూకీ తెలిసినా, సంబంధికులు ఎవరైనా ఉంటే కుషాయిగూడ పోలీసులను సంప్రదించాలని ఎస్సై సాయిలు తెలిపారు.

# సీతారాముల కళ్యాణోత్సవానికి ఆహ్వానం



మౌలాలి రైల్వే క్వార్టర్స్ సమీపంలోని ప్రశాంత్ నగర్ కాలనీలో గల శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ సేవా సమితి ఆధ్వ ర్యంలో ఈ నెల 6వ తేదీన శ్రీ సీతారాముల కళ్యాణ మహో త్సవం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరు కావాలని కోరుతూ బుధవారం ఆలయ కమిటీ సభ్యులు, మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హనుమంతరావుని ఆయన నివాసంలో కలిసి ఆహ్వాన పత్రికను అందచేశారు. -(మల్కాజిగిరి, మేజర్ న్యూస్)

# ప్రభుత్వం హెచ్‌సియు విద్యార్థులపై దుర్మార్గంగా వ్యవహరిస్తే ఊరుకునే ప్రసక్తి లేదు.. ప్రేమ కుమార్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : హెచ్ సి యు భూములను అమ్మితేనే ఖజానా నిండుతుందా , పర్యావరణ పరిరక్ష ణలో ప్రభుత్వానికి బాధ్యత లేదా అని కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి ముమ్మరెడ్డి ప్రేమ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. యూని వర్సిటీ భూముల కోసం పోరాడుతున్న విద్యార్థులను విచక్షణారహితంగా కొట్టడం వారిపై కేసులు పెట్టడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. విద్యార్థులపై వెంటనే కేసులు కొట్టివేయాలి, హెచ్ సి యు 400 ఎకరాల ఆక్రమణ ఆపివేయాలని , లేనిచో జనసైనికులు ఉద్యమించడం తప్పదు అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఐఎన్ నగర్‌లో 'జై బాపూ, జై భీమ్,జై సంవిధాన్'



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు బుధ వారం గౌతంనగర్ డివిజన్ పరిధిలోని ఐఎన్ నగర్ లో 'జై బాపూ, జై భీమ్,జై సంవిధాన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భం గా వారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్య క్రమంలో కార్పొరేటర్ జితేంద్రనాథ్, సీనియర్ నాయకులు చంద్రశేఖర్, లక్ష్మీకాంత్ రెడ్డి, బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్ ఇందిరా ప్రియదర్శిని, బి కే శ్రీనివాస్, వైనాల ప్రవీణ్, సిరిగిరి రాజు, జీడి.సంపత్ గౌడ్, మంద భాస్కర్, విజయలక్ష్మి, ఆర్వ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభా పురస్కారాలు ప్రదానం : శ్రీమానస రఘుశ్రీ

ముషీరాబాద్, మేజర్‌న్యూస్ :శ్రీమానస ఆర్ట్ థియేటర్స్ ,త్యాగరాయగానసభ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీవిశ్వావసు నామ సంవత్సర ఉగాది సందర్భంగా రాష్ట్ర స్థాయి ఉగాది ప్రతిభాపురస్కారాల ప్రదానోత్సవం త్యాగరాయగానసభలో ఘనంగా జరిగింది.ప్రముఖ కవి ,కీర్తిపురస్కార గ్రహీత వీపీ చందన్‌రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శ్రీమానస ఆర్ట్ థియేటర్స్ అధ్యక్షులు బండారుపల్లి రామచంద్రరావు, కళావీఎస్ జనార్ధనమూర్తి అతిథులుగా పాల్గొన్నారు.శ్రీవిశ్వావసు ఉగాది-పురస్కార గ్రహీతలు వీరే-ఎన్ఆర్ఎస్ ఎల్ఎన్‌మూర్తి(హనుమాన్‌ప్రాపర్టీస్ ,ఛైర్మన్), డా.కే. సాంబమూర్తి(న్యాయవాది, రచయిత), బల్‌వీర్(శిల్పి), శ్రీలక్ష్మి.వై. (రచయిత్రి, యాంకర్), రాజేంద్రకుమార్ పొన్న(చిత్రకారుడు), నవకాంత్ కరిడె( తెలుగు కాలిగ్రాఫ్ ఆర్టిస్టు), డా.ఐశ్వర్య పాతపాటి(మిస్ వరల్డ్), డా.చీదె శ్రీ సీతాలక్ష్మి (విద్యావేత్త, కవయిత్రి), డా.మేడిశెట్టి వెంకటేశ్వర్లు (సామాజికవేత్త, రచయిత), జీయస్ఆర్(కార్టూనిస్టు, గాయకుడు)-పురస్కారాలను అందుకున్నారు. వీరిని సంస్థ ప్రతినిధులు ఘనంగా సత్కరించి వారి ప్రతిభను కీర్తించారు. సంస్థ ఉపాధ్యక్షుడు డా.లలిత వాణి, కార్యదర్శి,కీర్తిపురస్కార గ్రహీత, రఘుశ్రీ(జాతీయ కవి)- ఈ వేడుకను నిర్వహించారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా సేవ చేయటం గర్వంగా ఉంది : ఎంఆర్ఆర్







మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సహాకారంతో మల్కాజిగిరి నియోజకవర్గం సమగ్రాభివృాఎద్ధికి తన శాయ శక్తులా పని చేస్తున్నానని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి (ఎంఆర్ఆర్) తెలిపారు. బుధవారం బిఆర్ఎస్ కార్పొరేటర్లు, నాయ కుల ఆధ్వర్యంలో మల్కాజిగిరి నియోజకవర్గ పరిధి లోని ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసి న 15 చలివేంద్రాలను ఆయన ప్రారంభించా రు. అంతకు ముందు ఆయన మల్కాజిగిరి నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లా డుతూ...అరుంధతి ఆసుపత్రి ద్వారా తాను ఏ విధంగా పేద ప్రజలకు ఏ విధంగా సేవలం దిస్తున్నానో,వేసవి కాలంలో 15 చలివేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా బీఆర్ఎస్ పార్టీ నాయకులు మేము ఎల్లప్పుడూమల్కాజిగిరి నియోజకవర్గం ప్రజలతోనే ఉన్నామంటూ తమ వంతు సేవలందిస్తున్నారని కొనియాడా రు. వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేం దుకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగ పడతా యన్నారు. ప్రతి ఒక్కరూ ఈ వేసవి కాలంలో ఇలాంటి చలివేంద్రాలు మరిన్ని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. చురుకైన నాయకులు, కార్యకర్తలున్న బీఆర్ఎస్ పార్టీ తరువున మల్కాజిగిరి ఎమ్మెల్యేగా తాను ప్రాతినిధ్యం వహించి, ప్రజలకు సేవచేయడం తనకు ఎంతో గర్వంగా ఉందన్నారు. నేరేడ్ మెట్ వాజ్ పేయ్ నగర్, అల్వాల్ మచ్చబొ ల్లారం, తుర్కపల్లి వద్ద ఆర్ యుబీ బ్రిడ్జి నిర్మాణ పనులకు, ఉత్తమ్ నగర్ రోడ్డు పను లకు అమోద ముద్ర లభించిందని, ఈ పను లు త్వరలో ప్రారంభమవుతాయని ఆయన వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాకారంతో మల్కాజిగిరి నియోజక వర్గంలో అభివృాఎద్ధి పనులను చేపడుతున్న ట్టు ఆయన చెప్పారు.మల్కాజిగిరి నియో జకవర్గం అభివృాఎద్ధికి ఎంతో సహకరిస్తున్నం దుకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృాఎతజ్ఞతలు తెలియజేశారు. మల్కాజిగిరి చౌరస్తాలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో, తాళ్ళబస్తీ, సఫిల్ గూడ చౌరస్తాలలో సీనియ ర్ నాయకుడు, జవహర్ నగర్ కార్పొరేటర్ ఏకేమురుగేశ్ ఆధ్వర్యంలో, అలాగే సుభాష్ నగర్ లో వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్, బాపూజీ నగర్, యాప్రా ల్ చౌరస్తాలో సీనియర్ నాయకులు మధు సూదన్ రెడ్డి, మహిళా నాయకులు రుబీన, నవనీత,కౌకూర్ బస్ స్టాప్ ప్రాంతంలో లక్ష్మణ్ యాద వ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరశురాంరెడ్డి,రావుల అంజయ్య,సయ్యద్ ఖలీల్,కరంచంద్, జెఏసి వెంకన్న,ఇబ్రహ్మీం, వాసగోని శ్రీనివాస్ గౌడ్, మండలి చిన్నాయాదవ్, గౌలీకర్ దినేష్ కుమార్, చిందం శ్రీనివాస్,శేఖర్ గౌడ్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు





దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృాఎషి చేస్తానని, స్థానికంగా నెలకొన్న ప్రతి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, సంఘ సభ్యులు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా ఈ నెల 6వ తేదీన పలు ప్రాంతాల్లో జరగబోయే శ్రీ రామ నవమి ఉత్సవాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

# శ్రీ వైష్ణవి జనప్రియ మహిళా మండలి సేవా కార్యక్రమాలు హర్షణీయం

## చలివేంద్రం ప్రారంభ కార్యక్రమంలో స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃసమాజ హితం కోరుతు శ్రీ వైష్ణవి జనప్రియ మహిళా మండలి సభ్యులు చేస్తున్న సేవా కార్యక్రమాలు హర్షణీయమని స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్ అన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి సంవత్సరం మహిళా మండలి వారు చలివేంద్రం ఏర్పాటు చేసి తన వంతు సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమైన విషయమన్నారు. వనస్థలిపురం డివిజన్ అభ్యుదయనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన చలివేంద్రం కార్యక్రమంలో మహిళా మండలి సభ్యుల కోరిక మేరకు సంజయ్‌కుమార్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని మహిళామండలి చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. పురుషులకు ధీటుగా కాలనీలో మహిళా మండలి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు, సంప్రదాయ పండుగలు, జాతీయ పండుగలను వైభవంగా నిర్వహించడం, మహిళల చైతన్యం కోసం సభ్యులు చేస్తున్న కృషి ఇతరులకు ఆదర్శనీయమన్నారు. సమాజహితం కోరుతు స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకు వచ్చి ఇలాంటి కార్యక్రమాలకు చేదోడు వాదోడుగా నిలవాలని ఈ సందర్భంగా సంజయ్‌కుమార్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వైష్ణవి జనప్రియ మహిళా మండలి అధ్యక్షురాలు పి. జ్యోతిసాయి, ఉపాధ్యక్షులు కె. రమ, పి. రాజేశ్వరి, జనరల్ సెక్రటరీ డి. పద్మావతి, జాయింట్ సెక్రటరీలు యం. మమత, పి. విజయలక్ష్మి, ట్రెజరర్స్ యం. పద్మావతి, విజయకుమారి, స్పోర్ట్స్ సెక్రటరీ పి. జయలక్ష్మి, సత్యవతి, కల్చరల సెక్రటరీలు పి. రమ, వసుందర, సిహెచ్.పద్మ, సభ్యులు దేవకి, భాగ్యలక్ష్మి, శశికళ, సావిత్రి, గోదాదేవి పాల్గొన్నారు.

### దేశంలో ఎక్కడా లేని విధంగా....

# రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం

## పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నూతనంగా చేపట్టిన సన్నబియ్యం పథకంలో భాగంగా చందానగర్ డివిజన్ పరిధిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మున్సిపల్ కల్యాణ మండపంలో పేదవారికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్నబియ్యం అందజేసే కార్యక్రమాన్ని రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్, ఏంబిసి చైర్మన్ జేరిపేటి జైపాల్, కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి, దొడ్ల వెంకటేష్ గౌడ్, ఉప్పలపాటి శ్రీకాంత్, నార్నె శ్రీనివాసరావు, డిఎస్ఓ శ్రీనివాస్, ఏఎస్ఓ వుల్లయ్య, డిఎమ్ గోపి కృాఎష్ణ తో కలిసి పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న చరిత్రాత్మక నిర్ణయంతో ప్రతి పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న ఆలోచనతో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించడం జరిగిందని, నిరుపేదల కడుపు నింపడమే ప్రభుత్వ ధ్యేయం అని, ఆకలితో అలమటించే పేదవాడికి సన్న బియ్యం అందించడం ద్వారా ఎంతో పుణ్యం కలుగుతుందని, రాష్ట్రంలోని 3 కోట్ల 10 లక్షల మందికి ఆరు కిలోల సన్నబియ్యం అందచేయడం జరుగుతుందని తెలిపారు. అందుకు ఎన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చుయినా ప్రభుత్వం భరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు , లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్లకోసం బిసి పోరు గర్జన

## పాల్గొన్న గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాష్ట్రంలో స్థానిక సంస్థలు,విద్య,ఉద్యోగాల్లో బి.సి.లకు 42శాతం రిజర్వేషన్లు కల్పించేందుకుగాను రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదం పొందిన బి.సి. బిల్లులను పార్లమెంట్‌లో ఆమోదంకోసం కేంద్ర ప్రభుత్వంపై బి.సి. సంఘాల నేతలతోకల్సి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి,టి.పి.సి.సి.అధ్యక్షులు బి. మహేష్‌కుమార్‌గౌడ్,రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్,కొండా తోపాటు పలువురు ఏమ్మెల్యేలు,ఏమ్మెల్సీలు,వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు,బి.సి.సంఘాల నేతలు,పార్టీ సీనియర్ నేతలుకల్సి ఢిల్లీలోని జంతర్‌మంతర్‌వద్ద బుధవారం నిర్వహించిన " బి.సి.ల పోరు గర్జన" కార్యక్రమంలో గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్ తరలివెళ్ళి పాల్గొన్నారు. జంతర్‌మంతర్‌వద్ద చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్ బి.సి.లకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించవల్సిందేనని గట్టీగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్ మాట్లాడుతూ బి.సి. బిల్లును పార్లమెంట్ లో ఆమోదించి, 9వ షెడ్యూల్డ్‌లో చేర్చవల్సిన అవసరం కేంద్ర ప్రభుత్వంమీద ఎంతో ఉందని ఆయన చెప్పారు. బి.సి.లకు 42శాతం రిజర్వేషన్లవల్లనే,తగిన న్యాయం చేకూర్చినట్లు అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఈ పార్లమెంట్ సమావేశంలోనే బి.సి.లకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును వెంటనే ఆమోదించాలని ఆయన డిమాండ్ చేశారు.

# కోలన్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పాదయాత్ర




నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఏఐసిసి అత్యంత ప్రతిష్టాత్మకంగా దేశవ్యాప్తంగా తీసుకున్న జై భీమ్ జై బాపు జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి అధ్వర్యంలో 7,8,9 వ వార్డులలో పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్ర కార్యక్రమంలో నియోజకవర్గ కో ఆర్డినేటర్ ఉజ్మా షకీర్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డిలతో కలిసి టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ నర్సారెడ్డి భూపతిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న భాజపా ప్రభుత్వం దేశ రాజ్యాంగాన్ని మార్చే కుట్రలను ప్రజలందరికీ తెలియచేస్తూ, జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ రచయిత అంబేద్కర్ త్యాగాలను తెలియచేస్తు ప్రజలను చైతన్యవంతం చేయడం కోసమే ఈ జై భీమ్ జై బాపు జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ నగేష్ చారి, మాజీ కార్పొరేటర్ చిట్ల దివాకర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ జీవన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కడియాల ఇందిర, ఓబిసి సెల్ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్ మధుసూదన్ రెడ్డి, సురేష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, వెంగయ్య చౌదరి, ప్రవీణ్, కుమార్ యాదవ్, సురేష్ యాదవ్, జగన్ యాదవ్, బండ్ల విజయ్, రవి, నాని, వర్మ రాజు, రమేష్, మల్లికార్జున్, గంగాధర్, శ్రీనివాస్, విష్ణు, చిరంజీవి, వాసు, వీరబాబు, రఫాత్, హరియా నాయక్, రాజేందర్, రామ్ చందర్ నాయక్, సాయి, లోకనంద్, మురళి కృాఎష్ణ, అరవింద్, తిరుపతి రెడ్డి, రాజి రెడ్డి, మధు, భూపతి కుమార్, కోటేశ్వర్, రాధా, నవ్య, సురేందర్ రెడ్డి, రవీందర్, తులసి దాస్, కుమార్ యాదవ్, పి శ్రీనివాస్, మీసాల శ్రీనివాస్ లక్ష్మణ్,సరిత రెడ్డి, పాస్టర్ రవి, హరి బాబు, రఘు, సురేష్, చిన్న కుమార్ యాదవ్, శ్రీనివాస్, బాలాజీ, శ్రీ రామ్ రెడ్డి, తులసి దాస్, మౌళీశ్వర్, శ్రీనివాస్, నారాయణ రెడ్డి, రుత్విక్, చింకు, నాగరాజు, జ్యోతి, మురళి, రామ, లక్ష్మణ్, హరీష్, గౌస్, శరత్, యశోద, గిరిజ కుమారి, హేమ రెడ్డి, సునీత, నగిన, కరుణ, కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఆకుల సతీష్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : బాచుపల్లి ప్రభుత్వ పాఠశాలకు తరగతుల గదుల నిర్మాణం కోసం 20 గుంటల స్థలం కేటాయిస్తూ బుధవారం కలెక్టర్ గౌతమ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గౌతమ్, ఎమ్మార్వో పూల్ సింగ్, అడిషనల్ కలెక్టర్ విజేందర్ రెడ్డి, లా ఆఫీసర్ చంద్రావతి, ఎంఈఓలకు ఆకుల సతీష్ కృాఎతజ్ఞతలు తెలిపారు. దాదావు 5 నెలలుగా పలుమార్లు అధికారులను కలిసి విన్నవించగా సానుకూలంగా స్పందించిన సానుకూలంగా స్పందించి వాటర్ వర్క్స నుండి అదనంగా ఉన్న 20 గుంటల స్థలాన్ని సామాన్యులు చదువుకునే ప్రభుత్వ పాఠశాల అదనపు తరగతుల కోసం కేటాయించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# హిమాయత్ నగర్‌లో మ్యాక్స్ ఫ్యాషన్ రీ లాంచ్





మాదాపూర్,మేజర్ న్యూస్ : ప్రముఖ ఫ్యాషన్ బ్రాండ్ మ్యాక్స్ ఫ్యాషన్ హైదరాబాద్ హిమాయత్ నగర్ ఓం అర్జున్ టవర్స్ లో బుధవారం ప్రారంభమైంది. సువిశాలమైన విస్తీర్ణంగల ఈ నూతన మ్యాక్స్ స్టోర్ అత్యాధునిక రూపంతో మంచి నాణ్యత, ఆకర్షణీయమైన దుస్తుల శ్రేణిని కలిగి ఉంది. అలాగే ఈ స్టోర్ హైదరాబాద్ ఫ్యాషన్ వినియోగదారుల అభిరుచికి తగిన విధంగా ఉంది. ఇక్కడ అన్నివర్గాల వారికి అందుబాటులో ధరలు ఉండటం విశేషం. వినియోగదారులు తాము చెల్లించిన ధరకు తగిన నాణ్యమైన దుస్తులను మ్యాక్స్ స్టోర్లలో పొందొచ్చు. కస్టమర్లు సంతృాప్తికరమైన ధరలకు ఆధునిక ఉమెన్స్వేర్, మెన్స్వేర్, కిడ్స్వేర్, ఫ్యాషన్ యాక్ససరీస్ కోసం, విలక్షణమైన, ప్రత్యేక గొప్ప షాపింగ్ అనుభవం కోసం మ్యాక్స్ స్టోర్ను సందర్శించవచ్చు.

# శ్రీరామ నవమి శోభాయాత్రలో ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్న ఛత్రపతి శంభాజీ విగ్రహం







అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్, మేజర్‌న్యూస్ః ఈనెల 6వ తేదిన శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకుని ప్రతి ఏటా గోసామహల్ ఏమ్మెల్యే టి. రాజాసింగ్ ఆధ్వ ర్యంలో నిర్వహించే శ్రీరామ నవమి శోభయాత్రను ఈసారి కూడ ధూల్‌పేట్ గంగాబౌ ళిలోని ఆకాష్‌పురి దేవాలయం నుంచి భారీ ఏత్తున ర్యాలీని నిర్వహిస్తున్నట్లు, ఈ ర్యాలీలో ఈసారి ప్రధాన ఆకర్షణగా శ్రీరాముడి విగ్రహంతోపాటు ఛత్రపతి శంభాజీ మహరాజ్ విగ్రహాన్నికూడ ఊరేగింపులో ప్రదర్శిస్తున్నట్లు గోషామహల్ ఏమ్మెల్యే టి. రాజాసింగ్ తెలిపారు. ఈ మేరకు బుధవారం జారీ చేసిన ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే శ్రీరాముడి విగ్రహంకు రంగులు దిద్దే కార్యక్రమం పూర్తి అయిందని,ఈ ర్యాలీలో ఈసారి ఛత్రపతి శంభాజీ మహరాజ్ విగ్రహంకూడ ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందన్నారు. ఈ ర్యాలీ ఏప్రిల్,6వ తేదిను మధ్యాహ్నం భారీ ఊరేగింపుతో బయలుదేరి,మంగళ్‌హాట్,పురానాపూల్ చౌరస్తానుంచి చుడిబజార్,బేగంబజార్ క్షత్రి,స్వస్తిక్ మిర్చి,సిద్ది అంబర్‌బజార్, స్వస్తిక్ మిర్చి,శంకర్ షేర్ హెటల్, గౌలిగూడ,కోఠి,సుల్తాన్‌బజార్ మీదుగా హనుమాన్ టెక్డీలోని హనుమాన్ వ్యాయామశాల స్కూల్ ప్రాంగణంకు చేరుకుంటుందని టి ఏమ్మెల్యే రాజాసింగ్ తెలిపారు. ఈ శోభయాత్రకు పలు ప్రాంతాల్లో పలు స్వచ్ఛంధ సంస్థల నిర్వాహకులు,ధార్మిక సంస్థలు,వ్యాపార సంస్థల నిర్వాహకులు శ్రీరామ నవమి శోభయాత్రకు ఘనంగా స్వాగతం పలికెందుకుగాను ప్రత్యేకంగా స్వాగత వేదికలు, అన్నదానం, ప్రసాద వితరణ కార్యక్రమాలుకూడ నిర్వహిస్తున్నట్లు ఏమ్మెల్యే టి. రాజాసింగ్ తెలిపారు. శ్రీరామ నవమి శోభయా త్రకు భారీ సంఖ్యలో యువకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని ఏమ్మెల్యే రాజాసింగ్ పిలుపునిచ్చారు.

# శ్రీరామనవమి పండుగ ఏర్పాట్లు చేయాలి కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: శ్రీరామనవమి పండుగ సందర్భంగా ఆలయాల సమీపంలో తగిన మౌలిక వసతులు కల్పించాలని మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ కోరారు. బుధవారం ఆయన, మల్కాజిగిరి డిప్యూటీ కమిషనర్ రాజు, ఇంజనీరింగ్ అధికారులను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ..శ్రీ రామనవ మి పండుగ సందర్భంగా రోడ్లపై గుంతలు పూడ్చాలని, చెట్ల కొమ్మలు ట్రిమ్మిం గ్, వీధి దీపాలు, దేవాల యాల వద్ద ప్రత్యేకం గా శానిటైజేషన్ ఏర్పాట్లు చేయాలని కోరా రు. అదే విధంగా దోమల నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని, సఫిల్ గూడ చెరువులో గుర్రపు డెక్క తొలగించాలని కార్పొరేటర్ శ్రవణ్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఈ ఆశలత, ఈఈ లక్ష్మణ్, డీఈ మహే ష్, బీజేపీ నాయకులు సునీల్, నాగరాజ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాసపురం కాలనీలో ఆలరించిన త్రైరాత్ర ప్రవచన కార్యక్రమం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః శ్రీ రామనవమిని పురస్కరించుకొని వనస్థలిపురం భక్త సమాజం వారు శ్రీనివాసపురం కాలనీలో నిర్వహిస్తున్న త్రైరాత్ర ప్రవచన కార్యక్రమం బుధవారం సాయంత్రం శ్రీనివాసపురం కాలనీ సంక్షేమ సంఘం భవనంలో ప్రారంభమయింది. కాలనీ అధ్యక్షులు గోపాల్‌రెడ్డి, కార్యదర్శి నరసింహారెడ్డి, కామేశ్వర్‌రావు, వనస్థలిపురం భక్త సమాజం అధ్యక్షులు సిహెచ్.వి.ఆర్.కె మూర్తి, విజయదుర్గ మహిళా మండలి సభ్యులు జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో పాల్గొని ప్రవచన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సుగ్గున శ్రీ రాములు చే నిర్వహించిన ప్రవచనం ఆహుతులను ఆలరించింది. కార్యక్రమానికి శ్రీనివాసపురం కాలనీ వాసులు, శ్రీ రామ భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమానికి అన్నమరాజు ప్రభాకర్‌రావు, కామేశ్వర్‌రావు, కాలనీ వాసులు పాల్గొన్నారని వనస్థలిపురం భక్త సమాజం అధ్యక్షులు సి.హెచ్.వి.ఆర్.కె. మూర్తి తెలిపారు.

# న్యాయవాది వైద్య అనిల్‌కు సత్కారం

కూకట్ పల్లి, మేజర్ న్యూస్: ప్రముఖ న్యాయవాది వైద్య అనిల్ ను కూకట్ పల్లి బార్ అసోసియేషన్ ఘనంగా సత్కరించింది. ఇటీవల కూకట్ పల్లి బార్ అసోసియేషన్ కు ఎన్నికలు నిర్వహించారు. కూకట్ పల్లి కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికల అదనపు చీఫ్ ఎన్నికల అధికారిగా వైద్య అనిల్ వ్యవహరించారు. అందుకుగాను కూకట్ పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. గోవర్ధన్ రెడ్డి ఉపాధ్యక్షులు కే. భీమయ్య, ప్రధాన కార్యదర్శి ఏ. సుదర్శన్ రెడ్డి లు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రెటరీ హర్షవర్ధన్ రెడ్డి, కోశాధికారి సైపుల్లా షరీఫ్, లైబ్రరీ సెక్రటరీ ఏ లావణ్య, స్పోర్ట్సు సెక్రటరీ సురేష్ కావేటి, లేడీస్ సెక్రెటరీ లతా బివిఎన్ఎల్ తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు అండగా కాంగ్రెస్

## – వెలిజర్లలో సన్నబియ్యం పంపిణీ



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 02): పేదలకు అండగా కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం నిలుస్తుందని, పేదలకు ఎలాంటి కష్టం వచ్చినా వారినిఆదుకోవడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందని వెలిజర్ల గ్రామ కాంగ్రెస్ నాయకులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని వెలిజర్ల గ్రామంలోని చౌకదర దుకాణంలో రేషన్ కార్డు దారులకు సన్నబియ్యాన్ని కాంగ్రెస్ నాయకులు దగ్గరుండి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని, పేదల సంక్షేమం కోసం పనిచేసే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అన్నారు. ఆకలితో ఏ ఒక్కరు అలమటించవద్దనే ఆశయంతో ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మిక నిర్ణయం సన్నబియ్యం పంపిణీ అన్నారు. రేషన్ కార్డులో ఉన్న ఒక్కో సభ్యునికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంతో పేదలంతా ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. దేశంలోనే ఇలాంటి పథకాన్ని ప్రవేశపెట్టిన మొదటి రాష్ట్రం మనదేనని అన్నారు. పేదలు కూడా సంపన్నులతో సహా సన్నబియ్యం తినేవిధంగా వారికి బియ్యాన్ని అందించాలని సీఎం రేవంత్ రెడ్డి ఈ పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి యాదయ్య, రేషన్ డీలర్ అనిమి కల్పన, గ్రామ కాంగ్రెస్ పార్టీ నేతలు తిరుపతి యాదవ్, శివరాజ్ గౌడ్, మధుసుదన్ రెడ్డి, జూంగారి నర్సింహ్మ, యువ నాయకుడు జూంగారి రవి, కందూరి ముకుంద గౌడ్, జూంగారి జంగయ్య, దేవగిరి కృష్ణ, అనిమి గణేష్ గౌడ్, చిన్న శివరాజ్ గౌడ్, కావలి నర్సింహ్మ, యాదయ్య, దాస్యనాయక్, అన్వర్, తుప్పురి వెంకటయ్య, పెంటయ్య, మహేశ్ యాదవ్, ప్రవీణ్. జంగయ్య గౌడ్, శ్రీను నాయక్, రోషయ్య, సాయి తదితరులు పాల్గొన్నారు.

# పొంచి ఉన్న ప్రమాదం..!





హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ నుంచి ఎల్బీనగర్ వైపునకు వెళ్లే హైవే పక్కన సర్వీస్ రోడ్డు ఇది. ఈ రోడ్డు పక్కనే ఓ వ్యక్తి పెద్ద ఎత్తున షెడ్డు నిర్మాణం చేపడుతున్నాడు. ఈ నిర్మాణానికి ఉపయోగించేందుకు తీసుకువచ్చిన మట్టిని రోడ్డుపై ఇలా పోశారు. ఈ మట్టి కుప్పలు రోడ్డుపై పోసి రెండు రోజులు గడుస్తున్నా ఎవరూ పట్టించుకోకపోవడం గమనార్హం. బుధవారం ఓ వ్యక్తి బైక్పై వస్తూ ఇవే మట్టి కుప్పలను గాయాల పాలయ్యాడు. కాగా, ఇబ్బందికరంగా రెండు రోజులుగా సర్వీస్ రోడ్డుపై మట్టి కుప్పలు ఇలా పోయడంతో వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అయినా ట్రాఫిక్ పోలీసులు, హైవే అధికారులు పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు మట్టి కుప్పలు తీయించే చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# విద్యార్థులు సేవభావాన్ని అలవర్చుకోవాలి : డాక్టర్ మృదుల







మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఏప్రిల్ 2): విద్యార్థులు నిస్వార్థంగా సేవ భావాన్ని అలవర్చుకోవాలని డిగ్రీ కళశాల ప్రిన్సిపల్ డాక్టర్ మృదుల అన్నారు. బుధవారం మండలంలోని సుభాన్‌పూర్, దిలావర్ గూడ జాతీయ సేవా పథకం యూనిట్ 1, యూనిట్ 3 ముగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...విద్యార్థినులు సేవా భావాన్ని అలవర్చుకోవాలని తమ కోసం కాకుండా సమాజ హితం కోసం పనిచేయాలని స్వార్థ పూరిత భావజాలంతో ఉన్న సమాజాన్ని సమాజ చైతన్యం కోసం ఉపయోగించాలని తెలిపారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు సమాజం పట్ల మనుషుల పట్ల ప్రేమ భావాన్ని కలిగి ఉండాలని సమాజానికి ఏమిస్తున్నామన్నది ప్రధానమైనదని, నా గురించి కాకుండా ఇతరుల గురించి ఆలోచించేవారు సమాజంలో సంతోషాన్ని పొందుతారని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కూడా మానవ విలువల పట్ల పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. సామాజిక సేవ చాలా గొప్పదని విద్యార్థి దశలో ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల వ్యక్తిత్వ వికాసం తో పాటు నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని అన్నారు. ఆర్థిక సంపద కన్నా వ్యక్తి ప్రవర్తన చాలా గొప్పదని విలువలతో కూడిన జీవితాన్ని గడపాలని పేర్కొన్నారు. జాతీయ సేవా పథకం విద్యార్థులకు ఎన్నో కొత్త విషయాలను సమిష్టి భావాన్ని సామాజిక స్పృహను కలిగిస్తాయని దేశ అభివృద్ధికి తోడ్పడతాయని సూచించారు. విద్యార్థి దశ ఇటువంటి సమాజ కార్యక్రమాలలో పాల్గొనడం వల్ల సామాజిక బాధ్యత పెంపొందుతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ భాస్కర్‌రెడ్డి, డాక్టర్ సరిత అధ్యాపక బృందానికి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ జీ. నర్సింహులు, డాక్టర్ ఎం మధుకర్ రావు, ప్రధానోపాధ్యాయులు శ్రీశైలం, పంచాయితి కార్యదర్శి రాము,గుత్తి రాజు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని జంతర్ మంతర్ వద్ద బీసీ పోరు గర్జన



కొండాపూర్,మేజర్ న్యూస్ : బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో చేపట్టిన బీసీ పోరు గర్జన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్, కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, నాయకులు,కార్యకర్తలతో కలిసి జంతర్ మంతర్ వద్ద బీసీ పోరు గర్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీల 42 శాతం రిజర్వేషన్ల బిల్లును పార్లమెంటులో కూడా ఆమోదించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శేఖర్ ముదిరాజ్, సయ్యద్ గౌస్, గిరి,అభిషేక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భూముల అమ్మకాన్ని విరమించుకోవాలి

★ బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు వనపర్తి బద్రినాథ్ గుప్తా



మంచాల, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 02) : సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని బీఆర్ ఎస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడు వనపర్తి బద్రినాథ్ గుప్తా డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించి 400 ఎకరాల భూముల వేలంను ప్రభుత్వం వెంటనే ఆపాలన్నారు. భవిష్యత్‌లో విద్యార్థుల జీవితాలను గాడిన పడేసే విధంగా ఉందని, తప్పుడు ఆలోచన పద్ధతిలోరాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించడం విడ్డూరంగా ఉందన్నారు. జేసీబీలతో భూములను మొత్తం చదును చేస్తూ అడ్డు వచ్చిన విద్యార్థులపై అక్రమ కేసులు పెట్టి దాడులు చేయడం సరైన పద్ధతి కాదన్నారు.

## జిల్లేడు గ్రామములో ఎస్ సి సబ్ ప్లాన్ కింద సి సి రోడ్డు ప్రారంభం



జిల్లేడు చౌదరి గూడెం. మేజర్ న్యూస్,( ఏప్రిల్.2):. మండల పరిధిలోని జిల్లేడు గ్రామములో బుధవారం నాడు ఎస్ సి కాలనీ లో ఎస్ సి సబ్ ప్లాన్ కింద సి సి రోడ్డు వేస్తున్న కాంగ్రెస్ నాయకులు ఎల్లేష్వర్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా గ్రామములో ఏమి అభివృద్ధి జరుగలేదని ప్రస్తుతం మన ఎమ్మెల్యే శంకర్ చొరవతో ఈ గ్రామములో ఇందిరమ్మ ఇళ్లు, గృహ జోతి పథకం కింద 200. ల యూనిట్ల వరకు. ఉచిత విద్యుత్ బిల్ మరియు మహిళలకూ ఉచిత బస్ ప్రయాణం. రైతులకు సన్న వాడ్లకు కింటాకు 500 రూపాయలు బోనస్ గా ఇస్తున్నామని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. అలాగే పేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం మంగళవారం నాడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాతుల సత్యాయ. ఏ. బాలయ్య. మద్దూరు జంగయ్య. బాలయ్య తదితులు పాల్గొన్నారు.